నిష్పాక్షిక వార్తల నిజరూపం
నేటిధాత్రి ®
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY



20 YEARS ANNIVERSARY నేటిధాత్రి
20 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని
20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు,
శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే
కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్



శుక్రవారం 21-06-2024 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 69 రూ॥ 6.00


# ధృతరాష్ట్రుడు

ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive

# కళ్లు తెరిచాడు?

## "అల్లం" జర్నలిస్టులకు "మేలుచేస్తాడా"!





- ఖమ్మంలో అల్లం గ(బ)ట్టి ప్రతిజ్ఞ!
- పదేళ్లకు ఇండ్లు గుర్తొచ్చాయా!
- జర్నలిస్టు సమస్యల మీద పోరాటం చేస్తావా!
- అక్రిడిటేషన్లు ఇప్పించలేని అసమర్థుడు అల్లం!




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888


- తెలంగాణలో ఆంధ్రా పత్రికలకు పెద్ద పీట వేసినప్పుడు ఏడున్నావ్!
- ఎందుకూ పనికి రాని పత్రికలను అప్ గ్రేడ్ చేసినప్పుడు ఏం చేశావ్.
- నికార్సైన తెలంగాణ పత్రికలను బతికించాలన్న సోయి లేదు.
- బీఆర్ఎస్ ను దుమ్మెత్తి పోస్తుంటే గుడ్లప్పగించి చూశావు.
- ప్రభుత్వ పథకాలను ఏనాడైనా రాశావా!
- జర్నలిస్టులలో అవగాహన కల్పించావా!
- అకాడమీ ద్వారా ఎంతమంది జర్నలిస్టులకు మేలు చేశావు.
- బీఆర్ఎస్ కు ఏనాడైనా అండగా నిలిచావా!
- జర్నలిస్టు సంక్షేమం పట్టించుకున్నావా?
- కనీసం జర్నలిస్టుల హెల్త్ కార్డుల అమలు జరిగేలా చూశావా!
- వడ్డించే అవకాశం వున్నప్పుడు దాక్కున్నావు.
- జర్నలిస్టుల అండగా నిలవాల్సిన సమయంలో కళ్లు మూసుకున్నావు.
- కుర్చీలో కూర్చొని కుయ్యి మనని అల్లం ఉద్ధరిస్తాడా!
- పదవి కోసం పాకులాడే అల్లం జర్నలిస్టులకు మేలు చేస్తాడా!
- కుర్చీ పట్టుకొని వేళాడిన వ్యక్తి మాటలు నమ్మమంటారా!
- తెలంగాణ పత్రికలకు అన్యాయం చేసిందే అల్లం.
- కళ్లు మూసుకొని జపం చేశావా!
- జర్నలిస్టులకు అండగా నిలిచింది లేదు.
- జర్నలిస్టులకు మేలు చేసింది లేదు.
- ఉద్యమం పేరు చెప్పి పబ్బం గడుకొన్నావు.
- పదేళ్లు పదవి పట్టుకొని వేళాడావు.
- తీయాల్సిన సమయంలో ముసుగు కప్పుకున్నావు.

## ఇప్పుడు అల్లం కళ్లు తెరిచినా ఎవరూ నమ్మరు.

హైదరాబాద్,నేటిధాత్రి:
అభినవ దృతరాష్ట్రుడు కళ్లు తెరిచాడు? హఠాత్తుగా పదేళ్ల తర్వాత నిద్ర లేచాడు? ఏమైంది నా సామ్రాజం? ఎటు పోయింది నా మంది మార్బలం? ఏం జరగుతోంది నా రాజ్యంలో? జర్నలిస్టులు ఇబ్బంది పడుతున్నారా? ఇండ్లు లేక బాధపడుతున్నారా? హెల్త్ కార్డులు పనిచేయక ఆగమౌతున్నారా? కనీసం అక్రిడిటేషన్లు లేక గుర్తింపు కోల్పోతున్నారా? తెలంగాణ పత్రికలు గోసపడుతున్నాయా? అయితే పదండి? పదండి!! ముందుకు పోరాటం చేద్దాం? ఉద్యమాలు చేద్దాం? మన హక్కుల కోసం పోరాటం చేద్దాం? నేను ముందుండి కొట్లాడుతా? అందరికన్నా ముందు నేనే గళం విప్పుతా? ప్రభుత్వం మీద యుద్ధం చేస్తా? ఈ మాటలు వింటే నవ్వొస్తుందా? కడుపార నవ్వుకోండి! అల్లం నారాయణను చూసి జాలి పడండి! కోపం తెచ్చుకోకండి!!అలాగే వుంటుంది. కొందరి మాటలు..చేతలు! పదేళ్ల తర్వాత అల్లం నారాయణకు మెలుకు వచ్చినట్లుంది. తెలంగాణ కొత్తగా కనిపిస్తోంది. అలా అప్పుడప్పుడు నేను నాయకుడిని అని గుర్తు తనకు తాను గుర్తుకు తెచ్చుకోవడానికో...నేను నాయకుడిని ఒకడినున్నానని జనానికి చెప్పడానికో ఇలాంటి మాటలు చెబుతుంటారు. తన ఉనికిని కాపాడుకోవడానికి ప్రయత్నం చేస్తుంటారు? ముందుగా అల్లం నారాయణ ఒక క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం వుంది. అల్లం నారాయణ జర్నలిస్టు నాయకుడా? లేక కేవలం తెలంగాణ ఉద్యమ కారుడా? ఇది జర్నలిస్టులకు అర్ధం కావాల్సిన అవసరం వుంది. ఎందుకంటే తెలంగాణ ఉద్యమం పేరుతోనే వెలుగులోకి వచ్చిన నాయకుడు అల్లం నారాయణ. మరి ఉమ్మడి రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యల కోసం ఏనాడు పోరాటం చేసింది లేదు. తాను చెప్పుకుంటాడామో! కాని జర్నలిస్టులు అంగీకరించాల్సిన అవసరం వుంది. ఎందుకంటే పద్నాలుగేళ్ల తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ జర్నలిస్టులకు ఆనాడు పోరాటం చేసి అల్లం నారాయణ అందించిన ఫలాలు లేవు. తెలంగాణ పత్రికల మనుగడకు ఆయన చేసిన సాయం లేదు.

### తెలంగాణ పత్రికల మనుగడ కోసం పోరాటం చేసింది అసలే లేదు.

ఆయన దృష్టిలో తెలంగాణ పత్రికలు పత్రికలే కావు. కనీసం కరపత్రికలు కూడా కావు. తెలంగాణలో ఆంద్రా పత్రికల పెత్తనాన్ని ఆయన ఆయా పత్రికల్లో పనిచేసినప్పుడు ప్రశ్నించిందిలేదు. నమస్తే తెలంగాణకు వచ్చిన తర్వాత కూడా ఆయన జర్నలిస్టుల సమస్యలు పట్టించుకున్నది లేదు. తెలంగాణ ఉద్యమ ప్రస్థానంలో జర్నలిస్టుగా గుర్తింపు కోసం పాకులాడడంతప్ప జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేసింది లేదు. తెలంగాణ వచ్చిన తర్వాత మీడియా అకాడమీ చైర్మన్‌గా తెలంగాణ పత్రికలకు ఏదైనా సాయం చేశాడా? అంటే

10 లో

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

నేటిధాత్రి ®
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY
నిష్పక్షపాత వార్తల నిజరూపం
శుక్రవారం 21-06-2024 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 69 రూ॥ 6.00

# త్వరలోనే ఉద్యోగాల నోటిఫికేషన్

## మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



**హైదరాబాద్,నేటిధాత్రి:**
అతి త్వరలోనే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ధర్నా చౌక్‌లో విద్యార్థుల ధర్నాపై మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. త్వరలోనే గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షలు ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగాల ఖాళీలను గుర్తించి అతి త్వరలోనే నోటిఫికేషన్ ఇస్తామని చెప్పారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పిన మాటలన్నీ నెరవేరుస్తామని మాటిచ్చారు. కొందరు విద్యార్థులు, నిరుద్యోగ మిత్రులు ఈరోజు ధర్నా చేస్తున్నారన్నారు. ఉద్యోగాల భర్తీ విషయంలో లీగల్ ఇబ్బందులు రాకుండా ఉండేందుకు నిపుణులతో చర్చిస్తున్నామని అన్నారు. జీవో 46 బాధితులకు తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.

# సింగరేణిని కాపాడుకుంటాం



- అవసరమైతే ప్రధానిని కలుస్తాం
- వేలదిమంది కొంగుబంగారం సింగరేణి
- డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క

**ఖమ్మం,నేటిధాత్రి:**
సింగరేణిని కాపాడుకునేందుకు ప్రధానిని కలుస్తామని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. విపక్షనేతలను కలుపుకుని వెళ్లి కలసి పరిస్థితిని వవరిస్తామని అన్నారు. తెలంగాణ ప్రాంతానికి ఉన్న ఏకైక ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి..ఈ సంస్థ తెలంగాణకు తలమానికమని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సింగరేణి బంద్ అయిపోతే ఆ ప్రాంతంలో ఉన్న వేలాది మంది ఉద్యోగాలు పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంస్థ కోసం దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీనీ కలుస్తామని అన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల వారిని కలుపుకుని ప్రధానిని కలుస్తామని తెలిపారు. తెలంగాణ ఆస్తులను కాపాడాలని విజ్ఞప్తి చేస్తాం, రాష్ట్ర ప్రభుత్వ ప్రయోజనాల కోసం తాము ఈ పని చేస్తామని తెలిపారు. ఇవన్నీ రాష్ట్ర ప్రయోజనాల కోసం చేస్తున్నావేనని అన్నారు. తమకు మద్దతు తెలిపిన సీపీఐ, మిగతా రాజకీయ పార్టీలను కలుపుకుని మోదీ దగ్గరకు వెళ్తామని వివరించారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం మల్లు భట్టి విక్రమార్క మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజల అవసరానికి సంబంధించి, రాష్ట్ర, దేశ ప్రజలకు తెలియాలని కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల అవసరాలు గురించి నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. కొన్ని రోజులుగా రాష్ట్రంలో ఉన్న బొగ్గు గనులను కేంద్ర ప్రభుత్వం వేలంమొదలు పెడుతుందని చెప్పారు. హైదరాబాద్ నగరంలో వేలం జరగబోతుందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు రాష్ట్రాన్ని పాలించింది. తెలంగాణ రాష్ట్ర ప్రజల హక్కులకు విఘాతం కలిగించేలా కేంద్ర ప్రభుత్వం మాటలు ఉన్నాయి. దాదాపు నలభై రెండు వేల మంది ఉద్యోగస్తులు నేరుగా సింగరేణిలో పని చేస్తున్నారు, 26 వేల మంది ఔట్ సోర్సింగ్‌లో పని చేస్తున్నారు. ఇన్ని వేల మందికి ఉద్యోగాలు కల్పించే సంస్థ గురించి రాష్ట్ర ప్రజలకు తెలియాల్సి ఉంది. 40 బొగ్గు గనుల్లో బొగ్గు ఉత్పత్తి జరుగుతుంది. ఇప్పుడు ఉత్పత్తి అవుతున్న 70 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి 2026 కి పూర్తిగా పడిపోతుంది. బొగ్గు ఉత్పత్తి సామర్థ్యాన్ని 2031, 32 వరకు నిలబెట్టుకోవాలన్న సింగరేణి కొత్త బొగ్గు గనులను సంపాదించుకోవాలి. లేదా సింగరేణి అనేది చరిత్రలా నిలిచిపోతుంది. సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థ కాబట్టి, నేరుగా జీ 2 జీ చేయాలి. కేంద్రంలో ఉన్న బీజేపీ 1957 చట్టం ప్రకారం సవరణ తీసుకుని వచ్చి దేశంలో ఉన్న బొగ్గు గనులు అన్నింటినీ ఆక్షన్ ద్వారా నిర్వహించే విధానాన్ని తీసుకొచ్చిందన్నారు. ఇకపోతే తెలంగాణ ప్రయోజనాల గురించి బీఆర్ఎస్ మాట్లాడటం సరికాదని మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కేంద్ర ప్రభుత్వం పెట్టిన బిల్లుకు సంపూర్ణ మద్దతు ఇచ్చిన బీఆర్ఎస్ ఇప్పుడు మేము పదేళ్లు సింగరేణిని కాపాడమని మాట్లాడుతున్నారు. 2021 అక్టోబర్ 29వ తేదీన ఒక సమావేశం ఏర్పాటు చేశారు. నవంబర్ 5 న గత సీఎం కేసీఆర్ ఒక కోర్ కమిటీ నిర్వహించారు. కేసీఆర్ గోదావరి ప్రాంతాల గనులు తీసుకోకూడదని ఆదేశాలు జారీ చేశారు. రెండు కంపెనీలు బీఆర్ఎస్ పార్టీకి దగ్గరి వాళ్లవి కాబట్టి సింగరేణికి కాకుండా వాళ్లకు ఇచ్చేశారు. ఒరిస్సాలో బల్క్ ఈ బ్లాక్ అని ఉంది. దాని ఒక్కదానికి బిడ్ వేయాలని ప్రయత్నం చేశారు. ఇప్పుడు కూడా తెలంగాణ మీద ప్రేమ ఉన్నట్లు బీజేపీ మంత్రులు మాట్లాడుతున్నారు. తెలంగాణలో తలమానికంగా ఉన్న ఈ శాఖ మీ దగ్గరకు వచ్చింది. సింగరేణి తరఫున రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని కలుస్తాం.రాష్ట్రంలో నిజంగా సమయం తీసుకుని ప్రధానిని, కిషన్ రెడ్డిని అందరం కలిసి కలుద్దాం. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా 0.5 పర్సంట్ చూపించి కేంద్ర ప్రభుత్వాన్ని కోరతాం. ఆ రెండు బ్లాక్‌లు కూడ మేము అడుగుతాం ఆ రెండు సంస్థల సమయం కూడా మించి పోయింది కాబట్టి వాటిని ఇతర కంపెనీలకు ఆక్షన్ పెట్టకుండా అడుగుతాం. ఎవరో వ్యక్తి అంటున్నాడు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలిసి పని చేస్తున్నాయని ఆరోపిస్తున్నారు. కేసీఆర్, కేటీఆర్ కానీ ఇంకా ఎవరైనా మాట్లాడటానికి, చర్చకు కాగితాలతో రావాలని మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.

# సింగరేణిని బొంద పెట్టే ప్రయత్నం

## సింగరేణిపై కాంగ్రెస్,బీజేపీల కుట్రలు

### కేసీఆర్ సింగరేణిని కాపాడితే.. రేవంతేమో బొంద పెట్టే ప్రయత్నం చేస్తున్నడు : కేటీఆర్



- సింగరేణిపై కాంగ్రెస్,బిజెపిల కుట్రలు
- వేలం పాటలను ఎందుకు అడ్డుకోరు
- మండిపడ్డ మాజీమంత్రి కేటీఆర్

**హైదరాబాద్,నేటిధాత్రి:**
సింగరేణికి బొగ్గు గనులు కేటాయించకుండా.. ఉద్దేశ పూర్వకంగా కుట్ర జరుగుతోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. గురువారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆనాడు 16 ఎంపీ సీట్లు ఇస్తే కేంద్రంలో నిర్ణయాత్మకంగా ఉంటామని కేసీఆర్ చెబితే.. వాటితో ఏం చేస్తారని సీఎం రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. 16 ఎంపీ సీట్లు వచ్చిన తెదేపా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ కాకుండా ఆపగలిగింది. ప్రస్తుతం రాష్ట్రంలో భాజపా, కాంగ్రెస్‌కు చెరో 8 సీట్లు ఉన్నాయి. బొగ్గు గనుల వేలం పెట్టవద్దని గతంలో పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి.. ప్రధాని మోదీకి లేఖ రాశారు. ఒడిశాలో రెండు గనులను వేలం లేకుండా నైవేలీ లిగ్నైట్‌కు అప్పగించారు. అలాగే గుజరాత్‌లో రెండు ప్రభుత్వ రంగ సంస్థలకు 2015లో వేలం లేకుండానే నేరుగా నాలుగు గనులు కేటాయించారు. తమిళనాడులో కూడా బొగ్గు గనులను వేలం నుంచి మినహాయించాలని ఆ రాష్ట్ర భాజపా అధ్యక్షుడు అన్నామలై కేంద్ర మంత్రిని కోరారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు లేకపోవడం వల్లే నష్టాల్లోకి వెళ్లింది. ఛత్తీస్‌గఢ్‌లోని బైలదిల్ల అనే గనిని క్యాప్టివ్ మైన్ కింద కేటాయించాలని వైజాగ్ స్టీల్ ఫాలాంట్ అడిగితే కేంద్రం ఇవ్వలేదు. ఆక్షన్‌లో అదానీకి అప్పగించింది. సొంతగని లేకపోవడంతో నష్టాల్లోకి వెళ్లిన విశాఖ ఉక్కును అమ్మాలని చూశారు. ఇప్పుడు సింగరేణి విషయంలో కూడా అదే విధమైన వ్యూహం అలవంబించబోతున్నారు. ఉద్దేశపూర్వకంగా జరుగుతున్న కుట్ర ఇది. 2021 డిసెంబరు 11 నాడు సింగరేణికి కోల్ బ్లాక్స్ కేటాయించాలని డిమాండ్ చేసిన రేవంత్‌రెడ్డి వైఖరి ఎందుకు మారింది? వేలంలో పాల్గొంటామని ఇప్పుడు చెబుతున్నారు. తెలంగాణలోని బొగ్గు గనులు వేలం వేయకుండా ఇప్పటి వరకు భారాస రక్షణ కవచంలా నిలిచిందని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి సింగరేణిని ఖతం చేసే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి బొగ్గు గనుల యాక్షన్‌ను ఎందుకు అడ్డుకోవడం లేదని ప్రశ్నించారు. 16ఎంపీల పవర్ ఏంటో ఏపీని చూస్తే తెలుస్తుందని ఉద్ఘాటించారు. రేవంత్ ఎందుకు ఆపడం లేదు. కేసుల భయమా? అని ఎద్దేవా చేశారు. అందుకే 16ఎంపీలు గెలిపించాలని ప్రజలను కోరామన్నారు. సింగరేణి మెడ మీద కేంద్రం కత్తి పెడితే సీఎం రేవంత్ ఆ కత్తికి సాన పడుతున్నారని సెటైర్లు విసిరారు. సింగరేణికి ప్రమాదం వస్తే కాపాడేది బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. సింగరేణిని కార్పొరేట్ గద్దలకు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ నిర్ణయాన్ని అడ్డుకుంటామన్నారు. వేలంలో పాల్గొనే వారు ఆలోచించాలని కోరారు. ఈ నిర్ణయాన్ని కేంద్రం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఒరిస్సా, గుజరాత్‌లో ప్రభుత్వ సంస్థలకు ఇచ్చి ఇక్కడ సింగరేణికి బొగ్గు బ్లాక్స్ ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. సింగరేణి వేలంలో ఎందుకు పాల్గొనాలని నిలదీశారు.

# పద్ధతి మార్చుకో.. రేవంత్ రెడ్డి

## పార్లమెంటు ఎన్నికల్లో మాదిగలకు ఒక్క సీటు కూడా ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది: మందకృష్ణ మాదిగ ఫైర్



**హైదరాబాద్,నేటిధాత్రి:**
సీఎం రేవంత్‌రెడ్డిపై మందకృష్ణ మాదిగ మరోసారి సీరియస్ అయ్యారు. పద్ధతి మార్చుకోకపోతే కాంగ్రెస్ పార్టీ ఉండదని.. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండరని హెచ్చరించారు. గురువారం మందకృష్ణ మాదిగ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ మెజారిటీ ఎంపీ స్థానాలు ఎందుకు గెలవలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో మాదిగలకు ఒక్క సీటు కూడా ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని మందకృష్ణ మాదిగ మండిపడ్డారు. మాదిగలకు చేసిన మోసానికి కచ్చితంగా రేవంత్ రెడ్డి రుణం తీర్చుకుంటామని అన్నారు. పద్ధతి మార్చుకోకపోతే కాంగ్రెస్ ఉండదు.. రేవంత్ ముఖ్యమంత్రిగా ఉండరని హెచ్చరించారు.




# మేయర్ గుండు సుధారాణి సభ్యత్వం రద్దు చేయాలి

## వరంగల్ కౌన్సిల్ సమావేశంలో బీఆర్ఎస్ కార్పొరేటర్ల నిరసన

**వరంగల్,నేటిధాత్రి:**
వరంగల్ కౌన్సిల్ సమావేశంలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు నిరసన వ్యక్తం చేశారు. భారీ పోలీస్ బందోబస్తు నడుమ వరంగల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. కౌన్సిల్ సమావేశానికి హాజరైన బీఆర్ఎస్ ఎమ్మెల్సీలను, కార్పొరేటర్లను పోలీసులు తనిఖీ చేసి పంపడంపై అసహనం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన మేయర్ గుండు సుధారాణి సభ్యత్వం రద్దు చేయాలని బీఆర్ఎస్ కార్పొరేటర్లు డిమాండ్ చేశారు. తెలంగాణ రాజముద్ర నుంచి కాకతీయ తోరణం, చార్మినార్‌ను తొలగించవద్దంటూ, ఓరుగల్లు ఖ్యాతిని కాపాడాలని ప్లకార్డులు పట్టుకుని బీఆర్ఎస్ కార్పొరేటర్లు నిరసన తెలిపారు.



నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ కార్పొరేటర్లు..



## పాఠశాలల్లో యోగాకు ప్రణాళిక

- స్కూళ్లలో కరికులమ్‌లో చేర్చే యత్నాలు
- పిల్లలకు యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ విద్యను

5 లో



5 లో

## ప్రైవేట్ స్కూళ్ల విద్యా వ్యాపారం

- పిల్లల చదువు భారం తడిసి మోపెడు



5 లో

## మిర్చితో నష్టం..పత్తితో కలిసి వచ్చేనా?

# "రసాభాస"ల మధ్య బల్దియా బడ్జెట్ ఆమోదం









- గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో 2024-2025 సంవత్సరానికి, రూ. 650.12 కోట్ల అంచనాలతో బల్దియా బడ్జెట్ ఆమోదించిన కౌన్సిల్
- నిరసన వ్యక్తం చేసిన బిఆర్ఎస్, బీజేపీ కార్పొరేటర్లు

**నేటిధాత్రి, వరంగల్ జి.డబ్ల్యు.ఎం.సి:**
వరంగల్ మహా నగర పాలక సంస్థకు సంబంధించిన 2024-2025 సంవత్సరానికి గాను, ముసాయిదా బడ్జెట్ అంచనాలను మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన గురువారం పాలక వర్గం ఆమోదించింది.
ఈ సమావేశంలో 1/3 కోరం హాజరైన తదుపరి బడ్జెట్ సమావేశం ప్రారంభించగా బల్దియా అకౌంట్స్ అధికారి సరిత బడ్జెట్ అంచనాలను వెల్లడించారు. రూ.650 కోట్ల 12 లక్షల అంచనాలతో రూపొందించిన బడ్జెట్ కు మెజారిటి సభ్యులు చేతులెత్తి అంగీకారం తెలపడంతో పాలక వర్గం బడ్జెట్ ను ఆమోదించింది. ఇందులో రూ.237 కోట్ల 2 లక్షలు సాధారణ పన్నుల ద్వారా, రూ.410 కోట్ల 10 లక్షలు వివిధ గ్రాంట్ల ద్వారా సమకూరుతుందని అంచనా వేశారు.

### ఈ సందర్భంగా మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ..,

ముఖ్యమంత్రి మరియు మున్సిపల్, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి రేవంత్ రెడ్డి దిశా నిర్దేశనంలో మంత్రి వర్యులు కొండా సురేఖ, ఎంఎల్ఏలు, కార్పొరేటర్ల సహకారంతో గ్రేటర్ వరంగల్ నగరాన్ని అభివృద్ధి పరిచేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని. అందరి సహకారంతో రానున్న రోజుల్లో వరంగల్ నగరాన్ని రాష్ట్రంలోనే ఉత్తమ నగరంగా అభివృద్ధి చేస్తామన్నారు. వరంగల్ నగర అభివృద్ధికి బడ్జెట్ దిక్సూచి అని, ప్రజలపై భారం లేకుండా పాలకవర్గ బడ్జెట్ ను ప్రవేశ పెట్టామన్నారు. వరంగల్ మహానగర పాలకవర్గం కొలువుదీరిన తర్వాత మూడవ సారి బడ్జెట్ ప్రవేశపెడుతున్నామని, నగర ప్రజలకు ఎలాంటి పన్నుల భారం లేకుండా ఈ ఏడాది 2024-25 ఆర్థిక సంవత్సరం అంచనాలు-వ్యయాలు సిద్ధం చేయడం జరిగింది. బల్దియా బడ్జెట్ లో వాస్తవాలకు దగ్గరగా ఉండేందుకు కొన్ని సవరణలు చేయడం జరిగింది. ఈ బడ్జెట్ డివిజన్ల అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి మరియు మున్సిపల్, పట్టణ అభివృద్ధిశాఖ మంత్రి ఏ. రేవంత్ రెడ్డి సారధ్యంలోవరంగల్ నగర అభివృద్ధికి దీర్ఘకాలికమైన ప్రణాళికలు రచించడం జరుగుతోందని అన్నారు. బల్దియా స్వంత ఆదాయం ద్వారా వచ్చే 237 కోట్ల 2 లక్షల రూపాయలలో, 80 కోట్ల రూపాయలు సిబ్బంది జీత బత్యాలు, 25 కోట్ల 80 లక్షల రూపాయలు పారిశుధ్య నిర్వహణకు, 18 కోట్ల 45 లక్షల రూపాయలు విద్యుత్ చెల్లింపులకు, 23 కోట్ల 70 లక్షల రూపాయలు గ్రీన్ బడ్జెట్ కు, 25 కోట్ల 75 లక్షల రూపాయలు ఇంజనీరింగ్ విభాగానికి, 18 కోట్ల 50 లక్షల రూపాయలు సాధారణ నిర్వహణకు, 1 కోటి 20లక్షల రూపాయలు టౌన్ ప్లానింగ్ కోసం, కోటి 50 లక్షల రూపాయలు డిజాస్టర్ రెస్పాన్స్ కొరకు కేటాయించడం జరిగిందని అన్నారు.
విలీన గ్రామాలలో, బలహీనవర్గాలు నివసించే ప్రాంతాలలోని మురికివాడల అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 14 కోట్ల 4 లక్షలు, అలాగే ప్రజా సౌకర్యాల కల్పన, పార్కుల అభివృద్ధి, జంతువధ శాలలు, వీధి వ్యాపారులు వెండింగ్ జోన్లు, ఓపెన్ జిమ్ ల ఏర్పాటుకు రూ. 5కోట్ల 20లక్షలు, వార్డుల వారిగా అత్యవసర అభివృద్ధి పనులు చేపట్టుటకు గాను రూ. 22కోట్ల 88 లక్షల రూపాయాలు కేటాయించడం జరిగిందని తెలిపారు. వరంగల్ నగరం ముంపుకు నివారణ చర్యల్లో భాగంగా కాలువలు నిర్మాణం చేపట్టుటకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి టి.యు.ఎఫ్.ఐ.డి.సి క్రింద నగరానికి 250కోట్ల రూపాయలు మంజూరు చేయడం పట్ల వరంగల్ నగర ప్రజల పక్షాన మరియు మన పాలకవర్గం తరఫున ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇందుకు సహకరించిన జిల్లాకు చెందిన రాష్ట్ర అటవీశాఖ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి వరంగల్ తూర్పు శాసన సభ్యురాలు కొండ సురేఖ కి, వరంగల్ ఎంపీ డాక్టర్ కావ్య, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కే.ఆర్. నాగరాజు, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, స్టేషన్ ఘన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి లకు ఈ కౌన్సిల్ సమావేశం ద్వారా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వరంగల్ మహా నగర పాలక సమగ్ర అభివృద్ధికి 2024-25 బడ్జెట్ ఎంతో దోహదం చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రావాల్సిన నిధులు అన్నీ జిల్లాకు చెందిన మంత్రివర్యులు, కొండ సురేఖ, వరంగల్ ఎంపీ డాక్టర్ కావ్య , వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కే.ఆర్. నాగరాజు, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, స్టేషన్ ఘన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి ల సహకారంతో సాదిద్దామని కోరారు. ఈ సందర్భంగా ప్రవేశ పెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉన్నదని బడ్జెట్ కేటాయింపులపై వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కే.ఆర్. నాగరాజు, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి లు, పలువురు కార్పొరేటర్ లు హర్షం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో ఎం.ఎల్.సి లు బస్వరాజు సారయ్య, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, పరకాల శాసనసభ్యులు రేవురి ప్రకాష్ రెడ్డి, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్షన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు, హన్మకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య , జిడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే, హన్మకొండ అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, డిప్యూటీ మేయర్ రిజ్వాన శమిమ్ మసూద్, కార్పొరేటర్లు, బల్దియా వింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
21-06-2024 శుక్రవారం

# జాతీయ రహదారి 163 పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ

**ములుగు (టౌన్), నేటిధాత్రి :** ములుగు జిల్లాలో గురువారం జాతీయ రహదారి 163 మహ్మద్ గౌస్‌పల్లి నుండి గట్టమ్మ వరకు జాతీయ రహదారి 163 పనులను జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ పరిశీలించారు. ఈ సందర్భంగా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని, నాణ్యత ప్రమాణాలను పాటించాలని, రోడ్డు పనులకు సక్రమంగా నీరు అందించాలి



పనులలో వేగం పెంచి త్వరితగిన పూర్తి చేయాలన్నారు.

# నీట్ పరీక్షల అవకతవకలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో సమగ్ర విచారణ జరపాలి

**ములుగు (టౌన్), నేటిధాత్రి :** ములుగు జిల్లా కేంద్రంలో నీట్ పరీక్షల అవకతవకలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈ రోజున కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ 2024 సంవత్సరంలో మే 5న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎన్‌ఏటి ఆధ్వర్యంలో 4750 కేంద్రాలలో 24 లక్షల మంది వైద్య విద్యార్థులు పరీక్షలు హాజరయ్యారు మే నాలుగో తారీఖున బీహార్ రాష్ట్రంలో పాట్నాలో విద్యార్థి ఒకరికి 30 లక్షలు నుండి 45 లక్షలు తీసుకొని పేపర్ లింక్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి ఈ విషయంలో 13 మందిని పోలీసులు అరెస్టు చేసి దర్యాప్తు చేస్తున్నారు అంతేకాకుండా గుజరాత్ రాష్ట్రంలో ఫారిన్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ అధినేత పురుషోత్తం రాయి మరియు తుషార్ బట్టలే ఉపాధ్యాయ సహకారంతో అక్కడ కూడా పేపరు లీకేజ్ అయినట్లు వార్తలు వస్తున్నాయి ఇక్కడ పది లక్షలు తీసుకున్నట్టు వార్తలు వచ్చాయి అసలు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ మీద కూడా



అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి వాస్తవంగా నీట్ ఎగ్జామ్ అయిపోయిన తర్వాత పది రోజులకు కీ విడుదల చేస్తారు కానీ నెల రోజుల దాకా కి విడుదల చేయలేదు విద్యార్థులకు అభ్యంతరాలు చెప్పడం కోసం అవకాశం లేకుండా చేశారు నీట్ ఫలితాలు పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు ఒకేసారి రావడంతో అనుమానాలకు దారి తీస్తున్నది గత పది సంవత్సరాల నుండి ఫస్ట్ ర్యాంకు ఇద్దరు ముగ్గురికి మాత్రమే వచ్చేది కానీ ఈ సంవత్సరము 69 మంది విద్యార్థులకు 720 మార్కులు వచ్చినాయి ఒకే సెంటర్లో ఏడుగురు విద్యార్థులకు రావడం చర్చనీయాంశం అవుతుంది కావున వీటన్నిటి దృష్టిపెట్టుకొని 24 లక్షల మంది విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టు న్యాయమూర్తి సే విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాం లేనియెడల విద్యార్థులకు న్యాయం జరిగేదాకా దశలవారి పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు ఎండి గపూర్ పాషా, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కొర్ర రాజు, రత్నం ప్రవీణ్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి , ఎం సి పి ఐ జిల్లా నాయకులు చంద్రయ్య, రైతుకు లి సంఘం జిల్లా నాయకుడు బానోతు నరసింహ, రాజు, జన్ను దేవేందర్, ఎండి సద్దాం, రాజన్న, గుండు సత్యనారాయణ, గుండు రామస్వామి, కారం రజిత మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ,ముమ్మిడి లక్ష్మి బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి ఆధ్వర్యంలో బడిబాట



**కాటారం, నేటిధాత్రి :** కాటారం మండలం దామరకుంట గ్రామ అంగన్వాడీ కేంద్ర ఆధ్వర్యంలో గురువారం అంగన్ వాడి బడిబాట నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ మూడు సంవత్సరాల ఉన్న పిల్లలను అంగన్వాడి కేంద్రం చేర్చడం వలన విద్యతో పాటు ఆటపాటలతో పోషక ఆహారం అందించడం జరుగుతుందని, మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల వరకు ప్రీ స్కూల్ కార్యక్రమం నిర్వహిస్తున్న తెలిపారు. గ్రామాల్లోని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు బడిబాట కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించినట్లు తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. జాతీయ నులి పురుగు ల నివారణ దినోత్సవ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలోని విద్యార్థులకు మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి గంగాధర్, ఏఎన్ఎం పద్మ, అంగన్వాడి టీచర్లు త్రివేణి, కౌసల్య, ఆశాలు సంధ్యారాణి, వసంత, శైలజ, యూత్ నాయకులు ఎనగంటి తిరుపతి రెడ్డి, రమేష్, రవితేజ తదితరులు పాల్గొన్నారు...

# వశిష్ట పాఠశాలకు కొమ్ము కాస్తున్న డీఈవో, ఎంఈఓలను సస్పెండ్ చేయాలి

## వశిష్ట పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్

**ఓదెల (పెద్దపల్లి జిల్లా), నేటిధాత్రి:** ఓదెల మండలం పోత్కపల్లి లో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వశిష్ట పాఠశాలకు అడ్డదారిలో పర్మిషన్స్ ఇచ్చిన డిఈఓ,ఎంఈఓ లను సస్పెండ్ చేసి వశిష్ఠ యాజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలని ఎస్ ఎఫ్ ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసారు.ఓదెలలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, ఆర్ల సందీప్, జిల్లాల ప్రశాంత్ లు మాట్లాడుతూ గ్రామం పోత్కపల్లిలో వశిష్ట పాఠశాల నిబంధనలకు విరుద్ధంగా గ్రామ పంచాయితీ పర్మిషన్ తీసుకోకుండా అడ్డదారిలో కట్టినటువంటి భవనంలోకి ఎలాంటి షిఫ్టింగ్ పర్మిషన్ లేకుండా మార్చి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ప్రభుత్వాన్ని మోసం



చేశారని అన్నారు. అదేవిధంగా అట్టి వశిష్ట పాఠశాల పేరు మీద కరెంటు కూడా తీసుకోకుండా పక్క ఇంట్లో నుండి దొంగ దారిలో విద్యుత్తు లైన్ తీసుకొని సంవత్సర కాలం నుండి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారని అన్నారు.అదే విదంగా డీఈవో,ఎంఈఓ,లకు పాఠశాలపై ఎన్నో వినతి పత్రాలు అందజేసిన తర్వాత కూడా ఎలాంటి ఎంక్వయిరీ లేకుండా వశిష్ఠ యజమాన్యంతో కుమ్మక్కై అడ్డ దారిలో పర్మిషన్ ఇచ్చి ప్రభుత్వాన్ని మోసం చేస్తున్న డీఈవో, ఎంఈఓ,లను సస్పెండ్ చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని అదే విదంగా వశిష్ఠ పాఠశాల గుర్తింపు రద్దు చేసి యాజమాన్యంపై తగు చర్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిద్దార్థ,నవీన్,రామ్ చరణ్,తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీకేజ్‌పై జ్యుడీషియల్ విచారణ చేయాలి

- సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం
- అడ్డుకున్న పోలీసులు అంబేద్కర్ సెంటర్ వద్ద ఉద్రిక్తత

**భూపాలపల్లి, నేటిధాత్రి :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో నీట్ పరీక్షను రద్దు చేయాలని కోరుతూ స్థానిక కొమురయ్య భవన్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ %చీూా% నిర్వహించిన నీట్ పరీక్షలలో పేపర్ లీకేజ్ వల్ల విద్యార్థుల భవిష్యత్తుతో, వారి జీవితాలతో చెలగాటమాడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు.నీట్ పరీక్ష పత్రాలను లీక్ చేయడం వల్లనే ఎన్నడూ లేని విధంగా 67 మంది విద్యార్థులకు టాప్ ర్యాంకులు వచ్చాయని అన్నారు. కేవలం హర్యానా లో ఒకే పరీక్ష సెంటర్‌లో రాసిన ఏనిమీది మంది సీరియల్ విద్యార్థులకు టాప్ ర్యాంకు రావడం దేశాన్ని ఆశ్చర్యానికి గురి చేసిందని అన్నారు. ఎన్.టి.ఏ నిర్లక్ష్యం మూలంగానే 24 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేసిందన్నారు. వెంటనే ఎన్.టి.ఏ ను(నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నీట్



పేపర్ లీకేజీ పై జుడిషియల్ విచారణ జరపాలని కోరారు. వైద్య విద్య ప్రవేశ పరీక్షను రాష్ట్రాలకు అప్పగించాలని కోరారు. పేపర్ లీకేజ్ ఘటనకు పాల్పడిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని కోరారు. దేశవ్యాప్తంగా విద్యార్థి సంఘాలు, రాజకీయ పార్టీలు,విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తుంటే నరేంద్ర మోడీ మౌనం పాటించడం సిగ్గుచేటు అన్నారు.వెంటనే నరేంద్ర మోడీ ఘటనకు సంబంధించి ప్రెస్ మీట్ పెట్టి విద్యార్థులకు సమాధానం చెప్పి క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.విద్యార్థులకు న్యాయం చేయకపోతే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున సమరశీల పోరాటాల నిర్వహిస్తామని హెచ్చరించారు.

అనంతరం సిపిఐ పార్టీ నాయకులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తుండగా పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట జరిగింది. ఉద్రిక్తత నడుమ సిపిఐ పార్టీ నాయకులు మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు క్యాథరాజు సతీష్, నేరెళ్ల జోసఫ్, వేముల శ్రీకాంత్, గోనెల తిరుపతి, లోకి రమేష్, ఎండి యాకూబ్ పాషా, అయిలి శరత్, గోలి లావణ్య, నాగచందన, వాసం రజిత, పల్లెల రజిత మౌనిక, రాజేశ్వరి సుమారు 250 మంది కార్యకర్తలు పాల్గొన్నారు...

# డీలక్స్ బస్సులో లక్కీడ్రా బాక్స్‌లు

## మహిళలకు గొప్ప శుభవార్త డి.ఎం రవీందర్

**పరకాల నేటిధాత్రి** తెలంగాణ ఆర్టీసీ డిలక్స్ అస్సుల్లో ప్రయాణం చేసే మహిళ ప్రయాణికులకు బహుమతులు అందచేయనున్నట్లు పరకాల డిపో మేనేజర్ రవిచందర్ తెలిపారు.డిలక్స్ బస్సుల్లో ప్రయాణం చేసే మహిళ ప్రయాణికులు వారి టికెట్ వెనుక వైపున వారి పేరు,ఊరు, మొబైల్ నంబర్ వ్రాసి బస్సులో ఏర్పాటు చేసిన లక్కీ డ్రా డ బాక్స్‌లో వేయలని సూచించారు.లక్కీ డ్రా ద్వార ఎంపికయిన మహిళ విజేతలకు ప్రథమ,ద్వితీయ మరియు తృతీయ బహుమతులు అందచేయనున్నట్లు మేనేజర్ తెలిపారు.కావున మహిళ ప్రయాణికులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు.

# నులిపురుగుల నివారణ మందుల పంపిణీ

**జమ్మికుంట, నేటిధాత్రి :** పభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు కార్యక్రమం ప్రారంభించారు. జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట మున్సిపల్ మరియు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో గురువారం రోజున నులిపురుగుల నిర్మూలన మాత్రలు అల్బెండజోల్ 48 ప్రభుత్వ పాఠశాలలో 60 అంగన్వాడి కేంద్రాలు 16 ప్రైవేట్ పాఠశాలలు ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాల 4 ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ఒకటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల రెండు ప్రైవేటు డిగ్రీ కళాశాలలో పిల్లలకు వైద్య సిబ్బంది పర్యవేక్షణలో పంపిణీ చేయడం జరిగింది. ప్రభుత్వ బాలికలు ఉన్నత పాఠశాలలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు పిల్లలకు అల్బెండాజోల్ మాత్రలు వేసి లాంచ్ అనంగా కార్యక్ర



మం ప్రారంభించారు. ఎంపీపీ దొడ్డే మమతా ప్రసాద్ పెద్దపల్లి గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలలో నులిపురుగుల మాత్రలు వేసి లాంచనంగా ప్రారంభించారు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి. జమ్మికుంటలోని కాకతీయ ఈ టెక్నో స్కూల్లో పిల్లలకు అల్బెండా జోలు మాత్రలు వేసి లాంచనంగా ప్రారంభించారు. మీరు ఇరువురు మాట్లాడుతూ మాత్రలు వేసుకోకుండా ఉన్న పిల్లలకు ఈనెల 27వ తేదీ నాడు వేయడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్స్ చందన. బిందు. సంధ్యారాణి. మహోన్నత కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శంకర్ రెడ్డి .ప్రజాప్రతినిధులు ములుగు ప్రణీత. కల్వల దీప్తి కిషన్ రెడ్డి. దిడ్డిరాము. గాజుల భాస్కర్. శ్రీపతి నరేష్. బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ .సూపర్వైజర్ రత్నకుమారి .అరుణ .స్వరూప. సదానందం. మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



**రామడుగు, నేటిధాత్రి:** ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం యొక్క 17వ విడుత 9.26 కోట్ల మంది రైతుల ఖాతాలకు ఇరవై వేల కోట్లకు పైగా నగదు బదిలీ చేసిన సందర్భంగా కరీంనగర్ జిల్లా రామడుగు మండల కేంద్రంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు సింగసాని మల్లేశం ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్రమోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పూరెల్ల శ్రీకాంత్ గౌడ్, బిజెవైఎమ్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి రాం, మండల ఉపాధ్యక్షులు కారుపాకల అంజిబాబు, బిజెవైఎమ్ మండల ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి లక్ష్మణ్, కార్యదర్శి ఉత్తేం కనుకరాజ్, ఐటీ సెల్ కన్వీనర్ మాడిశెట్టి జయంత్, అనుపురం శ్రీనివాస్, కలికోట శివకృష్ణ, రైతులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి.!

## తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు అచ్చునూరి కిషన్

**డెస్క్, నేటిధాత్రి :** ములుగు జిల్లా'లోని ప్రైవేటు విద్యాసంస్థల్లో అధిక ఫీజుల పేరుతో తల్లిదండ్రుల నుంచి విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై, విద్యా శాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోని విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని కోరుతున్నాం. అలాగే విద్యా హక్కు చట్టం 2009 ని పకడ్బందీగా అమలు చేసి పేద, మధ్యతరగతి విద్యార్థులకు మెరుగైన విద్య అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో పేద పిల్లలకు 25% సీట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షంలో దశల వారీగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నాము.



# జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన జానకి ధరావత్ ఐపీఎస్

**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :** మహబూబ్ నగర్ జిల్లా పరిధిలోని ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తూ ప్రజల భద్రత, రక్షణే ప్రధాన లక్ష్యమని నూతనంగా జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి జానకి ధరావత్, ఐపీఎస్ తెలియజేసారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా ఎస్పీగా నియమించబడిన శ్రీమతి జానకి ధరావత్, ఐపీఎస్, గురువారం రోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శ్రీ హర్షవర్ధన్, ఐపీఎస్ నుండి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ..జిల్లా పరిధిలోని సామ్యాసుడిని దృష్టిలో పెట్టికోని వారికి భరోసా కలిగించే విధంగా పోలీసింగ్ వుంటుందని, శాంతి భద్రతల విషయంలోను కఠినంగా వుంటామని, ఎవరైన శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, కఠిన చర్యలు తప్పావని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా, విద్వేషాలను



రెచ్చగొట్టేవారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని తెలియజేసారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన ఒడితల ప్రణవ్ బాబు

**వీణవంక, నేటిధాత్రి :** వీణవంక మండలం ఘనుముక్కుల గ్రామంలో ఇటీవల మరణించిన పెండ్యాల మల్లా రెడ్డి, గాజుల అంకుస్, మరియు ఇటీవల అనారోగ్యానికి గురి అయిన ఎండీ నసీరొద్దీన్ కూతురు హర్షిన్ ను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపినారు. హర్షిన్ ఆరోగ్య పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారి కుటుంబ సభ్యులకు వివరించారు. వారి వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, నాయకులు నల్ల కొండల్ రెడ్డి, చదువు జై పాల్ రెడ్డి,



కట్కూరి ఉపేందర్ రెడ్డి,మల్లారెడ్డి, సమ్మిరెడ్డి, కొండల్ రెడ్డి,ఎండి రషీద్, ఎండి సలీం, మోహన్ రెడ్డి, మద్దుల ప్రశాంత్, సంపత్ రెడ్డి,తదితరులు పాలుగోన్నారు

# ఎస్సీ ఎస్టీ కేసుపై ఎసిపి విచారణ

**రామడుగు, నేటిధాత్రి:** కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలో ఇరు పార్టీలకు మధ్య జరిగిన దాడి సంఘటనలో ఎస్సీ ఎస్టీ కేసు ఫిర్యాదుపై కరీంనగర్ రూరల్ ఎసిపి వెంకటరమణ విచారణ జరిపారు. గోపాలరావుపేట గ్రామస్తులైన బుర్ర శ్రీకాంత్, కాసారపు పరుశురాములు, ఎగోలపు కొమరయ్య, నేరెళ్ల రాజులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు, మిగతా వారి అరెస్టు కోసం గాలింపు చేపట్టామని రామడుగు ఎస్సై సురేందర్ తెలిపారు. ఈకార్యక్రమంలో



చొప్పదండి సిఐ ప్రకాష్ గౌడ్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శెట్టుపల్లి,చెంబునిగూడెం గ్రామస్తులకు పలు సూచన

## ఇల్లందు డిఎస్పి చంద్రభాను

**గుండాల (భద్రాద్రికొత్తగూడెం జిల్లా), నేటిధాత్రి:** గుండాల మండలంలోని శెట్టుపల్లి,చెంబునిగూడెం గ్రామాలప్రజలతో ఇల్లందు డిఎస్పీ చంద్రబాను మాట్లాడుతూ ఎవరు కూడా అసాంఘిక శక్తులకు సహకరించవద్దని తెలిపారు. ఎవరైనా కొత్త వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అదేవిధంగా పిల్లలను మంచిగా చదివించాలని, వారిని ప్రయోజకులను చేయాలని తెలిపారు. ఈమధ్య కాలంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని తమ యొక్క బ్యాంకు డీటెయిల్స్ ఎవ్వరికీ తెలియచేసి మోసపోవద్దున్నారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించకపోవటం వల్ల, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి అని, మద్యం సేవించి వాహనాలు నడుపవద్దని, ట్రిపుల్ రైడింగ్ చేయవద్దని, హెల్మెట్ పెట్టుకొని



డ్రైవ్ చేయాలని తెలిపారు. నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దని, లైసెన్స్ ఉన్న దుకాణలలో మాత్రమే విత్తనాలు కొనాలని, రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటుపడి జీవితాలు నాశనం చేసుకోవద్దని తెలిపారు.ఈ అవగాహనా కార్యక్రమం లో గుండాల సీఐ రవీందర్, కొమరారం యస్ఐ సోమేశ్వర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలను అరికట్టాలంటూ డీసీకి వినతి

**శేరిలింగంపల్లి, నేటిధాత్రి:** శేరిలింగంపల్లి సర్కిల్-20 పరిధిలోని కొండాపూర్ డివిజన్ అంజయ్యనగర్, సిద్ధిక్నగర్ కాలనీల్లో కొనసాగుతున్న అక్రమ నిరామ్ణాలను అరికట్టాలంటూ శేరిలింగంపల్లి డిప్యూటీ కమిషనర్ రజినీకాంత్రెడ్డికి సిద్ధిక్నగర్ వాసులు వినతిపత్రం అందజేశారు. రోడ్లను ఆక్రమిస్తూ, ఎలాంటి అనుమతులు లేకుండా 5 అంతస్తులకు పైగా నిర్మాణాలను కొనసాగిస్తుండడంతో స్థానికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నట్లు డీసీకి తెలిపారు. అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని డీసీ రజినీకాంత్ రెడ్డి హామీ ఇచ్చినట్లు స్థానికులు తెలిపారు. 60 నుంచి 100 గజాలలో 6 అంతస్తులు నిర్మిస్తుండడంతో డ్రైనేజీ, మంచినీటి, పార్కింగ్లకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, నిర్మాణాలపై నుంచి



ఇటుకలు, స్త్రీలు పడుతుండడంతో పక్కన వారు తీవ్ర భయభ్రాంతులకు గురవుతున్నట్లు తెలిపారు.

వినతి అందజేసిన వారిలో కొండాపూర్ బీజేపీ ఎస్సీ మోర్చ ప్రెసిడెంట్ చందు, కాలనీ వాసులు శంకర్, రాజు, విజయ్, యాదయ్య, కేతన్, తదితరులు ఉన్నారు.

# నూతన ఎస్సైని కలిసిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పార్టీ నాయకులు



**మంగపేట, నేటిధాత్రి :** మంగపేట నూతన ఎస్సైగా బాధ్యతలు తీసుకున్న టివిఆర్ సూరిని మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ,మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్,జిల్లా నాయకులు తుమ్మ మల్లారెడ్డి,కాకులమర్రి ప్రదీప్ రావు, తాటి కృష్ణ, కూర్బన్ అలీ,మండల నాయకులు,చిట్టీమల్ల సమ్మయ్య, చిలకమర్రి రాజేందర్, మాలికంఠ శంకర్ ,రఘు,చల్లగురుగుల తిరుపతి ,దంతానపల్లి నరేందర్, పి ఎ సి ఎస్ డైరెక్టర్ సిద్ధంశెట్టి లక్ష్మణ్ రావు, కమలాపురం గ్రామ కమిటీ అధ్యక్షులు తుక్కని శ్రీనివాస్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి,తిమ్మంపేట గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ్ పూజారి సతీష్,వివిధ హోదాలో ఉన్న నాయకులు ,తదితరులు పాలుగోన్నారు.

# జమ్మికుంట మార్కెట్‌కు 9.78కోట్ల ఆదాయం

## క్వింటా పత్తి ధర 7.350

**జమ్మికుంట, నేటిధాత్రి :** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కు పత్తి కొనుగోల రూపంలో 9 .78 కోట్ల ఆదాయం వచ్చిందని మార్కెట్ కార్యదర్శి రెడ్డి నాయక్ తెలిపారు వరంగల్ పెద్దపల్లి మార్కెట్లలో కంటే గరిష్ట ధర జమ్మికుంట లోనే పలుకుతుందన్నారు దీంతో భూపాలపల్లి హనుమకొండ పెద్దపల్లి జిల్లాల నుంచి పత్తి విక్రయానికి తీసుకురావడంతో ప్రతి సంవత్సరం ఆదాయం పెరుగుతుందని తెలిపారు అలాగే ఈరోజు పత్తి ధర 7350 పలికింది గురువారం మార్కెట్ కు రైతులు 8 వాహనాల్లో 108 క్వింటాళ్ల విడి పత్తి విక్రయానికి తీసుకురాగా గరిష్టంగా 7350 కనిష్టంగా 6670 పలికింది నిన్నటితో పోలిస్తే తాజాగా ప్రతి ధర 250 రూపాయలు పెరిగింది

# పాఠశాలల్లో యోగాకు ప్రణాళిక

- స్కూళ్లలో కరికులమ్‌లో చేర్చే యత్నాలు
- పిల్లలకు యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ విద్యను బలోపేతం చేసేందుకు ప్రభుత్వాలు కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నాయి. ఆట పాటలు, యోగాసనాలతో పిల్లల్లో మానసిక ఆరోగ్యం నింపేందుకు రంగం సిద్ధం చేస్తున్నాయి. క్రీడాంశాల్లో యోగగాను జోడించి అనేక ప్రభుత్వాలు ముందుకు సాగుతున్నాయి. ప్రతి ఏటా విద్యాశాఖ ఉపాధ్యాయులకు పాఠ్యాంశాలపై పట్టు సాధించేందుకు అవసరమైన వృత్తి నైపుణ్యాలను అందిస్తోంది. ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించి మారిన పాఠ్యాంశాల ఆధారంగా బోధన తీరు మెరుగుపడేలా చర్యలు తీసుకుంటుంది. ఎన్నో ఏళ్లుగా వ్యాయామ ఉపాధ్యాయులకు ఎలాంటి శిక్షణ తరగతులు లేవు. మారుతున్న కాలానుగుణంగా విద్యార్థుల ఆరోగ్యం, ఇతర అంశాలపై దృష్టిసారించలేక పోతున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన విద్యాశాఖ ఇటీవల వ్యాయామ ఉపాధ్యాయులకు నాలుగు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించింది. యోగా, ఆరోగ్యం, కరాటే, మానసిక అంశాలపై తర్ఫీదునిచ్చారు. విద్యార్థులకు ఆత్మస్థైర్యం పాఠాలు బోధించేలా చర్యలు చేపట్టింది. ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా వసతులు కరవయ్యాయి. ప్రార్థన చేసేందుకు స్థలం కొరత పీడిస్తోంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ పరిస్థితి నెలకొంది. ఏడాదిలో స్వాతంత్య, గణతంత్య వేడుకల సమయంలో తప్ప క్రీడా పోటీల ఊసేలేదు. ఆసక్తి ఉన్నా విద్యార్థుల్లో ప్రతిభ కనుమరుగవుతోంది. అప్పుడప్పుడు మండల, జిల్లా స్థాయి పోటీలకు తప్ప రాష్ట్ర, దేశ స్థాయిలో గుర్తింపు కరవైంది. సగానికిపైగా పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు ఖాళీలుగా దర్శనమిస్తున్నాయి. ఫలితంగా ప్రతిభావంతులైన విద్యార్థులు ప్రాధాన్యం లేక నిరాశకు గురవుతున్నారు. ఇన్నాళ్లుగా ఈ అంశాలకు దూరమైన పిల్లలకు సంపూర్ణత చేకూర్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. మానసిక వికాసం, శరీర దారుఢ్యంతోపాటు మెదడు చురుకుదనంతో ఉండేలా సమగ్ర నిరంతర మూల్యాంకనం విధానంలో భాగంగా వ్యాయామ విద్యను తప్పని సరిగా అమలు చేయాలని నిర్ణయించారు. యోగా, ఆత్మరక్షణ కోసం కరాటే, క్రీడలు, ఆర్యోగంతో సర్వతోముఖాభివృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కస్తూర్బా, ఆదర్శ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న వ్యాయమ ఉపాధ్యాయులకు గతంలో నాలుగు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించారు. యోగాసనాలు, కరాటే, ఆటలు, ఆర్యోగం తదితర విషయలపై బోధన ఎలా చేయాలనే అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థుల మేధస్సు ప్రశాంతత కోసం చర్యలు తీసుకున్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే భవిష్యత్తు ను చక్కదిద్దుకుంటారు. ఆటలతోపాటు వ్యక్తిగత ఆరోగ్య పాఠాలు బోధించాలని వివరించారు. క్రీడల్లో ఉత్తేజపూరితంగా తర్ఫీదు ఇచ్చేలా శిక్షణ ఇచ్చారు. ప్రతి రోజు వ్యాయామ, ఆరోగ్య విద్యను అమలు చేసేందుకు ప్రణాళికలు చేస్తున్నారు. ప్రతి రోజు ఓ పీరియడ్ కేటాయించాలని నిర్ణయించారు.. 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు రోజువారీగా నిర్ణయించిన ప్రణాళికను అమలు చేసేందుకు చర్యలు చేపట్టారు. క్రీడా మైదానాలను సిద్ధం చేయాలని, బ్జడెట్‌లో నిధులు కేటాయించాలని నిర్ణయించారు. క్రీడలతో పాటు అథిలెటిక్స్ పోటీలు నిర్వహించనున్నారు. వీటిపై ఇతర పాఠ్యాంశాల మాదిరిగానే సమ్మెటీవ్-1,2 పరీక్షలు నిర్వహిస్తారు. ప్రతిభావంతులైన వారిని ప్రోత్సహిస్తూ జాతీయస్థాయిలో పాల్గొనేలా సిద్ధం చేస్తారు. ఇతర దేశాల్లో బాల్య దశలోనే ఆరోగ్యం, మానసిక ఉల్లాసాన్ని అందిస్తున్నారు. మన దగ్గర ఆటలాడుకోవాలనే ఆసక్తి ఉన్నా ఆట స్థలం కరవే...ప్రతిభ ఉన్నా శిక్షకుడి సేవలు దూరమే...ఎలాంటి శిక్షణ లేకున్నా ఏకలవ్యులా పలు పోటీల్లో విద్యార్థులు సత్తాచాటుతున్నారు. సగానికిపైగా పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ...మరికొన్నిటికి పోస్టుల మంజూరు లేదు...విద్యార్థుల్లో మానసిక పరిపక్వత లోపిస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా వసతులు ఆందోళన కల్గిస్తున్నాయి. క్రీడా మైదానాలు లేని చోట సమీపంలో అందుబాటు లో ఉన్న స్థలాలను ఎంపిక చేసుకుని తీసుకోవాలి. సగానికిపైగా ఖాళీలు ఉండటంతో వీటిని భర్తీ చేయాలి. క్రీడాకారుల ప్రయోజనం కోసం ఆట వస్తువులు, ఇతర వసతులు కోసం నిధులను కేటాయించాలి. విద్యాక మిటీ సభ్యులను భాగస్వాములను చేసి ప్రజా విరాళాలతో ముందుకుసాగేలా ప్రతిపాదనలు తయారు చేసుకోవాలి. ఉన్నత పాఠశాలల్లో వ్యాయామ విద్య అమలు చేస్తున్నప్పటికీ ప్రాథమికస్థాయిలో లేకపోవడం అన్యాయమే. ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ విద్యను పకడ్బందీగా అమలు చేస్తుండగా ప్రైవేటు పాఠశాలల పరిస్థితి ఏంటనేది ప్రశ్నార్థకమే. పలు పాఠశాలలకు క్రీడా వసతులు లేవు. పాఠశాలల గుర్తింపునకు ముందు కనీస వసతులు ఉంటేనే అనుమతి పత్రం ఇవ్వాలి. నిబంధనలు పాటించకుండానే అనుమతులు ఇవ్వడంతో విద్యార్థులు ఆటలకు దూరమవుతున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో ప్రార్థన చేసుకునేందుకూ స్థలం లేకపోవడం గమనార్హం. ప్రైవేటు పాఠశాలల్లో కూడా వ్యాయమ విద్య పక్కాగా అమలు చేస్తే క్రీడా వెలుగులు అందుతాయి.




# ఆరోగ్య ప్రక్రియ మన యోగా !

**డెస్క్,నేటిధాత్రి:**
మానవుల ఆరోగ్యాన్ని,శరీరాన్ని, మనసును అదుపులో పెట్టుకునేలా రూపొందించిన అద్భుత ప్రక్రియ యోగ. ఇది ఎంతో ప్రాచీన కాలం నాటిది. రుషుల సాధనతో యోగా ప్రక్రియను రూపొందించారు. ఇది ప్రపంచానికి భారతదేశం అందించిన మహత్తర ప్రక్రియ. యోగాతో మనిషి శరీరం, మనస్సు, ఆరోగ్యం అదుపులో ఉండగలవు. భారతదేశం చేసిన ప్రయత్నంతో ఐక్యరాజ్యసమితి జూన్ 21న అంతర్జాతీయ యోగగా దినోత్సవంగా గుర్తించింది. దీంతో యోగాకు ప్రాధాన్యంతో పాటు, అంతర్జాతీ యంగా దీనిని ఆచరించే వారి సంఖ్య పెరిగింది. యోగా అనేది 5వేల సంవత్సరాల నుండి భారతదేశంలో ఉన్న జ్ఞానం యొక్కఅంతర్భాగంగా గుర్తించారు. చాలా మంది యోగా అంటే శారీరక వ్యాయామము, కేవలం కొన్ని శారీరిక కదలికలు ,ఇంకా శ్వాస పక్రియ అని మాత్రమే అనుకుంటారు. నిజానికి మానవుని అనంతమైన మేధాశక్తి , ఆత్మశక్తిల కలయికగా నిరూపితం అయ్యింది. విజ్ఞానశాస్త్ర ప్రకారం యోగా అంటేపరిపూర్ణ జీవనసార విధానం. దీనిలోజ్ఞాన యోగము (తత్వశాస్త్రము ), భక్తి యోగము , రాజ యోగం మరియు కర్మ యోగములు ఉన్నాయి. యోగాసనాలు అంటే రాజయోగ పక్రియలో పైన చెప్పిన యోగాలన్నిటిలో సమతౌల్యాన్ని , ఏకత్వాన్ని తీసుకువస్తాయి. యోగా అనేది ఆరోగ్యకరమైన శక్తిని పుంజుకునే ఆనందకరమైన అనుభూతి. ఇది సులభమైన, కష్టతరమైన శ్వాసపక్రియతో కూడుకున్నటువంటి పక్రియ. దీనిద్వారా శారీరక , మానసిక సమతౌల్యంఏర్పడుతుంది. ఇది ఒక బహుముఖ ప్రజ్ఞానాన్నికలిగించే కార్యక్రమం. ఇందులో యోగాసనాలు,శ్వాసపక్రియ , యోగాకి సంబంధించిన జ్ఞానము. ఇంకా ధ్యానము పొందు పరిచబడి ఉంటాయి. యోగా చేస్తున్న వారిలో మానసిక, ఆరోగ్య సమస్యలు ఉండవని నిరూపితం అయ్యింది. నిత్యం యోగా చేసిన వారు ఆనందంగాను, ఉత్సాహంగానూ ఉండడాన్ని గమనించ వచ్చు. యోగాతో మనస్సు, శరీరం అదుపులో ఉంటుందని కూడా నిరూపితం అయ్యింది. ఇది వేల ఏళ్లుగా ఈ ప్రక్రియ సాగుతోంది. అందుకే ఐక్యరాజ్యసమితి మన వినతిని గుర్తించి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రకటించింది. జూన్ 21నే యోగా దినోత్సవం జరుపుకోవడానికి గల కారణం ఆరోజు ఉత్తరార్ధ గోళంలో అత్యధిక పగటి సమయం కావడమే. ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో ఆ రోజుకు ప్రత్యేకత కూడా ఉంటుంది. ఎక్కువ పగటి సమయం ఉన్న రోజుగా గుర్తింపుపొందడంతో అదేరోజును అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితికి ప్రధాని మోదీ సూచించారు. యోగా దినోత్సవం అందుబాటులోకి వచ్చాక దీనిని ఓ కార్యక్రమంగా కాకుండా నిరంతర ప్రక్రియగా ఆచరించడం మొదల య్యింది. అనేక దేశాలు, దీనిని ఆరోగ్యంలో భాగంగా అమలు చేస్తున్నాయి. ముస్లిం దేశాలు సైతం దీని ప్రాధాన్యాన్ని గుర్తించాయి.దీర్ఘకాలిక రోగాలను సైతం అదుపు చేసే అవకాశం యోగా ద్వారా లభించగలదు. శరీరం సౌష్టవంగా ఉండేందకు కూడా యోగా ఉపయోగపడుతుందిం. ఇది నేర్చుకునే విద్యార్థులకు తమను తాము ఇంటి వద్ద నే చేసుకోవచ్చు. ఇది క్రొతగా నేర్చుకునేవారికి,రోజు సాధన చేసుకునేవారికీ అన్నిరకముల వయసుల వారికి ఉపయోగ పడుతుంది. చేసేవారి జీవన విధానములో ఎన్నో గొప్ప మార్పులు చోటుచేసు కున్నాయి. దీర్ఘ కాలికమైన అనారోగ్యాల నుండి బయట పడ్డారు. ఇంకొందరికి ఇతరులతో మసలుకొనా విధానంలో మార్పులు వచ్చాయి. నెర్చుకునే వ్యక్తులు వారి అనుభూతులని వివవరించారు. వారు ఎంతో సంతోషంగా, ఆతురత తగ్గి,ఓర్పు పెరిగి,కుశల బుద్ధి కలిగి, పరిపూర్ణ ఆరోగ్యాన్ని పొందుతున్నారు. ఇందుకు ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. యోగాలో ఉన్న అద్భుతమేమంటే యోగాసనాలు శరీరానికి ధృఢత్వాన్ని, శక్తిని ఇస్తాయి. అందుకే పెద్దవారైన, చిన్నవారైన, ధృడంగాఉన్నవారైన,లేనివారైన ఆసనాలు వేయడానికి ఇష్టపడతారు. సాధన చేస్తున్న కొద్దీ ఆసనాల వెనకాల ఉన్న అంతరార్థం బాగా అవగాహనకు వస్తుంది. ఆసనంలో ఉంటూనే బాహ్య కరమైన శారిరిక క్రమం నుంచి అంతరంగిక పరివక్రుత అనుభూతిలోకి వస్తుంది. యోగ ద్వారా గర్భిణుల ఆరోగ్యం కుదుట పడి, టెన్షన్‌ల నుంచి బటపడుతున్న తీరు చూస్తున్నాం. అలాగే ఎన్నోరకాల మానసిక రుగ్మతలకు యోగా ద్వారా పరిష్కారం దక్కుతోంది. యోగ మన జీవితంలోని అంతర్భాగమే. యోగ అనేది ఒక్కొక్క రకంగా అర్థమవుతుంది. యోగాలో ప్రధానమైనది ప్రాణాయామం. అనగా ఒకరి శ్వాస మీద పట్టు సాధించడం. ఇంకా శ్వాసను పీల్చే శక్తిని పెంచడం. సరైన శ్వాస పక్రియ శరీరంలోని అధిక ప్రాణవాయువును రక్తంలోనికి, మెదడులోనికి ప్రసరింపచేసి ప్రనసక్తిని పెంపొందిస్తుంది. ప్రాణాయామం అనేక యోగాసనాలు వేయటంలో దోహదపడుతుంది. ఈ రెండింటి సమ్మేళనము ప్రాణాయామం. యోగాసనాలు శరీరానికి మనస్సుకు స్వత్చతను, వ్యక్తిగత అనుసాసనాన్ని ఇస్తాయి. ప్రాణాయామం యొక్క మెళకువ మనలను లోతైన లేదా ఘాఢమైన ధ్యానములోనికి తీసుకువెళుతుంది. యోగ సూత్రాలను సరళంగా, వివరంగా, అందరికి అందుబాటులోనికి తీసుకురావటమే లక్ష్యంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. అత్యంత లాభాన్ని నిజజీవితంలో ఎలా అనుభవించగలం అన్న అంశం మీద ఇది కేంద్రీకృతమై ఉంటుంది. ఆరోగ్య సమస్యలు గాని, భావావేశాలు గాని, వ్యక్తిగత జీవితం పైన ప్రభావాన్ని చూపుతుంటాయి. అలాంటి వారు యోగా సాధన ద్వారా ఉపశమనం పొందవచ్చని నిరూపింతం అయ్యింది. జీవన సరళిలో చిన్న చిన్న మార్పులతో సమస్యలని సహజంగానే అధిగామించడం సాధ్యమనికూడా తెలుసుకోవచ్చు. నిత్యంయోగా చేస్తూ ఆనందమయ జీవితం పొందడానికి ప్రతి ఒక్కరూ కనీసం ఓ అరగంటయినా కేటాయిస్తే మంచి ఫలితం దక్కవచ్చు. ఏటా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించేందుకు ప్రయత్నంగా భావించాలి.

# ప్రైవేట్ స్కూళ్ల విద్యా వ్యాపారం

## పిల్లల చదువు భారం తడిసి మోపెడు

**నిజామాబాద్,నేటిధాత్రి:**
ప్రైవేటు పాఠశాలల తీరుపై విద్యాశాఖ అధికారుల్లో పూర్తిగా నిర్లక్ష్యం కనిపిస్తోంది. కనీస వసతులు కరవైనా పట్టించుకోవడంలేదన్న ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. ఫీజుల విషయంలో ఇప్పటికే విద్యార్థి సంఘాలు పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా.. వాటి నియంత్రణ దిశగా కనీస చర్యలకు చేపట్టలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. బడి ఆవరణలో ఎట్టిపరిస్థితుల్లో విద్యను వ్యాపారం చేసేలా పుస్తకాలు, ఏకరూప దుస్తులను విక్రయించవద్దనే నిబంధనను ఉల్లంఘిస్తున్నా..చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. అనుమతులు సహా ఇతర వ్యవహారాల్లోనూ పర్యవేక్షణ కొనసాగించడం లేదు. కమిషన్లతో వ్యాపారం .. కొన్ని పాఠశాలల యాజమాన్యాలు ఆయా పుస్తక విక్రయ దుకాణాలతో ముందస్తు ఒప్పందాన్ని కుదుర్చుకుంటున్నాయి. కొన్ని ప్రైవేటు బడుల్లో ఫీజులుం కొనసాగుతోంది. వసతులు, సౌకర్యాలు ఎలా ఉన్నా నాణ్యమైన విద్య ముసుగులో అక్రమార్జనకు కొన్ని పాఠశాలలు తెరతీస్తున్నాయి. బడుల్లో పుస్తకాలు, ఏకరూప దుస్తులను విక్రయించవద్దని.. ప్రభుత్వం, న్యాయస్థానం ఆదేశించినా జిల్లాలో ఆ వ్యవహారం బాహాటంగానే సాగుతోంది. కాసుల కక్కుర్తితో బడిలో వ్యాపారం నడుస్తోంది. తప్పనిసరి పరిస్థితుల్లో విద్యార్థుల తల్లిదండ్రులు వారు చెప్పిన ఫీజును కాదనలేక.. పుస్తకాలను మరో చోట కొనలేక నానాతంటాలు పడుతున్నారు. ఎల్‌కేజీ విద్యార్థి పుస్తకాలకే రెండువేల వరకు ఖర్చవుతోంది. ఇక కెజీ పెరిగిన కొద్దీ రకరకాల పుస్తకాలు కావాలంటే జేబు గుల్లకాక తప్పడంలేదు. వీటికితోడుగా రాత కోసం మరో 10 నోటు పుస్తకాలను కొనాల్సిందే. బడికి బస్సులోనే పంపాలి. ఇందుకోసం నెలకు రవాణా రుసుం కట్టాలి. పుస్తకాలకు డ్రెస్‌లకు



మరో రెండు వేలు, బెల్టు, బ్యాగు, బూట్లు ఇతర నోటు పుస్తకాలకు మరో మూడువేలు వసూల చేస్తున్నారు. పిల్లలుఫలానా షాపులోనే ఇవన్నీ కొనే విధంగా రహస్య ఒప్పందాలు కొందరు కుదుర్చుకున్నట్లు సమాచారం. పుస్తక దుకాణాల వారే అధికంగా అన్ని పాఠశాలలతో ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు తెలిసింది. ఒక్కో పాఠశాల నుంచి సుమారు 400 నుంచి 1200 మంది పిల్లలు ఉంటున్నారు. ఇలా వారి సంఖ్యను బట్టి బడులకు కమిషన్ అందిస్తున్నట్లు తెలుస్తోంది. పిల్లలకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలన్నీ అక్కడే కొనాలే నిబంధనను పెడుతున్నారు. దీంతో విధిలేని పరిస్థితుల్లో విద్యార్థుల తల్లిదండ్రులు వారి చెప్పిన ధరలకే తీసుకోవాల్సి వస్తోంది. ఇలా జిల్లా వ్యాప్తంగా కొన్ని విద్యాసంస్థలు కోట్ల రూపాయల్లో లావాదేవీలు చేస్తున్నాయంటే అతిశయోక్తి కాదు. ఒక్కో బడిలో ఒక్కో విధమైన ధరల్ని నిర్ణయించారు. తరగతుల వారీగా పాఠ్యపుస్తకాలతోపాటుగా నోటు పుస్తకాలను అమ్ముతున్నారు. ఏ ఒక్కటి తీసుకోకున్నా ఒప్పుకోవడం లేదు. సట్టణంలో ఒకటి రెండు బడులకు మినహాయిస్తే ఏ ఒక్క చోట విద్యార్థులు ఆడుకునేందుకు మైదానాలు లేవు. పైగా విద్యార్థులకు క్రీడల కోసం కొన్ని చోట్ల ప్రత్యేక ఫీజు వసూలు చేస్తున్నారు. మైదానం సంగతేంటని.. తల్లిదండ్రులు ప్రశ్నిస్తే వారంలో ఒక రోజు పట్టణశివారులో ఉన్న మైదానానికి పిల్లలను బస్సులో తీసుకెళ్తామనే సమాధానాలు వినిపిస్తున్నాయి.

# అస్తవ్యస్థంగా డ్రైనేజీ వ్యవస్థ

## పట్టణాల్లో మారని పరిస్థితులు

**నిజామాబాద్,నేటిధాత్రి:**
దశాబ్దాల కాలంగా మున్సిపల్ పట్టణాలకు డ్రైనేజీలకు వెచ్చిస్తున్న నిధులు నిష్ఫలం అవుతున్నాయి. నిధులు ఖర్చు అవుతున్నా మురుగు నీటికి పరిష్కారం లభించడం లేదు. ఇలా పెద్ద నగరాల్లో సైతం డ్రైనేజీ అవ్యవస్థను చూస్తే ఈ అనుమానాలు కలగకమానవు. దశాబ్ద కాలంలో సుమారుగా కోట్ల వరకు వ్యయం చేసి ఉంటారని అంచనా. ఏటా బల్దియాకు విడుదలయ్యే నిధుల్లో మొదటి ప్రాథమ్యంగా డ్రైనేజీలకే కేటాయిస్తుంటారు. ఇన్ని నిధులు కేటాయించినా ప్రణాళిక లేని నిర్మాణాలతో నిధులు నిష్ప్రయోజనంగా మారుతున్నాయి. అసంపూర్తి డ్రైనేజీలు, నివాసాల మధ్య ఖాళీ స్థలాల్లో మురుగు గుంతలు అభివృద్ధిని వెక్కిరిస్తుంటాయి. ఏటా కోట్ల నిధులు ఖర్చుచేస్తున్నా ఏ కాలనీకి మురుగు నుంచి విముక్తి దక్కడంలేదు. కాలువల నిర్మాణం చేపట్టే సమయంలో నిర్దేశిత ప్రమాణాలు పాటించక పోవడం, నాణ్యతకు తిలోదకాలివ్వడంతో మురుగు నీటి పారుదల వ్యవస్థ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. పాత కాలువల స్థానంలో కొత్తవి వేస్తున్నా పైపులు వేయకుండా మళ్లీ ఓపెన్ డ్రైనేజీ కొనసాగిస్తున్నారు. నిజామాబాద్‌లో కూడా అలాగే చేస్తున్నారు. దీంతో మళ్లీ చెత్తాచెదారం నిండడం మినహా ప్రయోజనం ఉండదు. ఆర్థిక సంఘం, రాష్ట్ర ఆర్థిక సంఘం, ప్రణాళిక, ప్రణాళికేతర, ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక పద్దుల కింద వచ్చిన నిధులతో వీటి నిర్మాణాలు చేపట్టారు. ఈ ఒక్క ఏడాదిలోనే పెద్ద మొత్తంలో ఖర్చు చేశారు. అంతకుముందు వివిధ పథకాల్లో వచ్చిన నిధులు ఈ పనులకే వెచ్చించారు. ఇళ్ల నిర్మాణ అనుమతుల్లో బెటర్‌మెంట్, డెవలప్‌మెంట్ పేరిట రుసుములు వసూలు చేస్తారు. ఇందుకు తగ్గట్లుగానే మురుగు కాలువలు, రహదారులు, తాగు నీటి సరఫరా వ్యవస్థలను అభివృద్ధి చేయాల్సి ఉంటుంది. లేఅవుట్ లేకుండా రోజుకో కాలనీ పుట్టుకొస్తున్న తరుణంలో భగర్భ మురుగు నీటి పారుదల వ్యవస్థ పెద్ద సవాలుగా మారింది. ఈ నేపథ్యంలో వచ్చిన నిధులతో నిర్మిస్తున్న డ్రైనేజీలు ప్రణాళికా బద్ధంగా ఉండటంలేదు. వచ్చిన నిధులతో డ్రైనేజీలు నిర్మించామా లేదా అన్నదే ప్రధానంగా మారింది. నిధుల రాకను బట్టి ఒక్కో వీధికి ఒక్కోసారి ప్రాధాన్యతనిస్తున్నారు. ప్రమాణాలు పాటించకుండా నిర్మిస్తున్న కాలువలు ప్రజలకు సౌకర్యవంతంగా ఉండటం లేదు. నిధులు బురదలో పోసినట్లవుతుంది. పట్టణానికి మురుగు సమస్య తీరడం లేదు.

# మిర్చితో నష్టం..పత్తితో కలసి వచ్చేనా?

## మరోమారు పత్తివైపు రైతుల మొగ్గు

**ఆదిలాబాద్,నేటిధాత్రి:**
మిరప పంట సాగు చేసినా అందుకు తగ్గట్లు మార్కెట్ సౌకర్యం లేకపోవడం, రోజురోజుకు ధర తగ్గడం వల్ల మిరప పంట సాగుచేసిన రైతులకు శాపంగా మారింది. పత్తి పంటకు బదులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని ప్రభుత్వం సూచించిన మేరకు అన్నదాతలు పంట మార్పిడికి శ్రీకారం చుట్టారు. దీనికితోడు జిల్లాలో మిరప పంటకు అనువైన నేలలు ఉండటంతో ఎక్కువ మంది రైతులు పత్తికి బదులు మిరప వైపు మొగ్గుచూపారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా పత్తి, వరి పంటల తర్వాత మూడో పంటగా మిరప సాగు చేయడం విశేషం. అమ్మబోతే అడవి.. కొనబోతే కొరివి.. అన్న చందంగా మారింది మిర్చి రైతుల పరిస్థితి. ప్రభుత్వాల అసమర్థత కారణంగా ఆరుగాలం కష్టించి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక అల్లాడారు. కనీసం పండించిన పంటను అమ్ముదామంటే మార్కెట్లో కొనేవారు కరవయ్యారు. దిక్కుతోచక పంటను కొందరు స్వయాన తగులబెట్టి తమ కడుపు మంటను వెళ్లగక్కారు. మరికొందరు కూలీ కూడా వెళ్లదని పంటను చేలల్లోనే వదిలేసారు. చేసేది లేక నిస్సహాయంగా ఆగ్రహాన్ని, ఆవేదనను తమలోనే అణచివేసుకున్నారు. దీంతో ప్రస్తుతం మళ్లీ మిర్చివేయాలంటేనే భయపడుతున్నారు. దీంతో మరోమారుపత్తి వేసేందుకు రైతులు సమాయత్తం అయ్యారు. పంటను మార్కెట్‌కు తరలిస్తే ఖర్చులు కూడా వెళ్లక మిరప రైతు





కుదేలు అయ్యారు. మొదట తీసిన పంటే పూర్తి స్థాయిలో అమ్మకపోగా.. కనీసం మరో రెండు దఫాలుగా తీయాల్సిన పంట చేలోనే ఉండిపోయింది. దిగుబడులు ఆశాజనకంగా ఉన్నా.. అందుకు తగ్గట్లు ధర లేకపోవడం మిరప రైతులను కుదేలు అయ్యేలా చేసింది. స్థానికంగా మిరప పంటను కొనుగోలు చేసేందుకు మార్కెట్ సౌకర్యం లేకపోవడంతో జిల్లా రైతులు పక్క రాష్ట్రంలోని నాగ్‌పూర్ మార్కెట్‌పై ఆధారపడ్డారు. గతేడాది పలికిన ధరే ఈసారి పలుకుతుందని.. కష్టాలు తీరుతాయని కౌలుకు తీసుకొని కొందరు పంట సాగు చేశారు. మిర్చి ద్వారా నష్టపోయిన రైతులు ఇప్పుఉడ పత్తి ద్వారా అదృష్టం పరీక్షించుకోబోతున్నారు.

# ప్రత్యామ్నాయ ఉపాధిలో బీడి కార్మికులు

## ఇతరవృత్తుల్లో స్థిరపడుతున్న మహిళలు

**నిర్మల్,నేటిధాత్రి:**
ప్రస్తుతం మారిన పరిస్థితుల కారణంగా జిల్లాలో బీడీ పరిశ్రమ తీవ్ర సంక్షోభంలో కూరుకుపోతోంది. రోజురోజుకూ బీడీ పరిశ్రమ బలహీన పడుతుండటం కార్మికులకు శాపంగా మారుతోంది. అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు, పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా ప్రభుత్వాలు చేస్తున్న ప్రచారాలు, సిగరెటc వినియోగ ప్రాబల్యం పెరగడం లాంటి అంశాలన్నీ బీడీ పరిశ్రమను దెబ్బతీస్తూ వస్తున్నాయి. వేలాది మంది బీడీ కార్మికులకు ఉపాధిపై భరోసా రోజురోజుకూ కరవవుతున్న క్రమంలో తప్పుకుంటు న్నారు. పొగాకు దుష్ఫలితాలపై సమాజంలో అవగాహన కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం లక్షలాది మంది బీడీ కార్మికుల జీవనాన్ని ప్రభావితం చేస్తోంది. కారణం.. బీడీ పరిశ్రమ కేంద్రీకృతమైన ఈ ప్రాంతంలో ప్రత్యామ్నాయ ఉపాధి కరవైంది. బీడీ వినియోగం తగ్గిపోవడంతో ఈ పరిశ్రమ యజమానులు ఉత్పత్తిని తగ్గిస్తున్నారు. బహిరంగ మార్కెట్‌లో బీడీకి డిమాండ్ వారిపై ఆధారపడి జీవిస్తున్న వారందరికీ స్వయం ఉపాధిపై, వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చి తాత్కాలిక ఉద్యోగులుగా తీసుకోనున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఇదే వృత్తిని నమ్ముకొని వీరంతా జీవనం సాగిస్తున్నారు. బీడీ పరిశ్రమ సంక్షోభంలో నెట్టుకొస్తున్న తరుణంలో ప్రభుత్వం వీరికి ఉపాధి అవకాశాలు కల్పించడంతో బతుకులు బాగుపడనున్నాయి. నిర్మల్ జిల్లాలో ఉన్న 60 వేల మంది కార్మికులతో పాటు వారిపై ఆధార పడుతున్న దాదాపు మరో 1.50 లక్షల మందికి ఉంటారని కార్మికశాఖ అధికారులు అంచనా వేశారు. ఉద్యానవనం (పండ్లు, పూలు, కూరగాయల సాగు), కోళ్ల పరిశ్రమ, గేదెలు, గొర్రెల పెంపకం, కుట్టు శిక్షణ, ఎంబ్రాయిడరీ, చేతి వృత్తులు, అగర్‌బత్తుల తయారీ, పాపడ్, పచ్చళ్ల తయారీపై ఆసక్తి చూపుతున్నారు. వీటితో పాటు వివిధశాఖల్లో దినసరి ఉద్యోగాలుగా పనులు చేసేందుకు కూడా శిక్షణ ఇవ్వనున్నారు. ఇందులో టైలరింగ్, బ్యూటీషియన్, బ్యాంకింగ్, ÷నాన్స్, బీమా ఏజెంట్లు, ఆసుపత్రుల్లో సేవలు, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్, పశువైద్య సేవలపై శిక్షణ ఇవ్వనున్నారు. బీడీ కంపెనీలు ఎప్పుడు మూతపడుతున్నాయో తెలియని పరిస్థితి ఏర్పడింది. బీడీలు చుట్టుడమే జీవనాధారంగా ఉన్న అనేక కుటుంబాల భవితవ్యం ప్రశ్నార్థకం అవుతుంది. స్వయం ఉపాధి పొందేందుకు రుణ సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉంది.

# నిర్వీర్యం అవుతున్న ప్రభుత్వరంగం

**ఏలూరు,నేటిధాత్రి:**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న నూతన ఆర్థిక, పారిశ్రామిక విధానాల వల్ల ప్రభుత్వరంగం నిర్వీర్యమవుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి డేగా ప్రభాకర్ తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టి బిసి, మైనార్టీలకు ప్రయివేటురంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని, ఢిల్లీ తరహాలో కార్పొరేట్ కాలేజీల్లో, స్కూళ్లలో ఫీజుల నియంత్రణ ఉండాలని డిమాండ్ చేశారు. సహజ వాయువుల వెలికితీతతో సారవంతమైన భూములు నాశనం కావడమే కాకుండా పర్యా వరణానికి పెనుముప్పు వాటిల్లుతుందన్నారు. జిల్లాలోని అండలూరు, కృష్ణా జిల్లా మోదుగుమూడి, కొమరల్లపూడి తీరప్రాంతాల ప్రజలు భయాందోళన చెందుతున్నారన్నారు. దీనివల్ల ఉత్పన్నమయ్యే మిథేన్ భూతాపాన్ని పెంచుతుందని, అణుధార్మిక రాడన్ వాయువు వెలువడి వాయుకాలుష్యం ఏర్పడుతుందని శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారని తెలిపారు.

# మత్తడివాగును ఆధునీకరించాలి

## ఆయకట్టు రైతుల వినతి


**ఆదిలాబాద్,నేటిధాత్రి:**
జిల్లాలోని తాంసి మండలం వడ్డాడి సమీపంలో నిర్మించిన మత్తడివాగు ప్రాజెక్టు కుడికాలువ నిర్మాణంతో 1200 ఎకరాలకు సాగునీరు అందనుంది. దీనిని పూర్తిస్థాయిలోకి అందుబాటులోకి తీసుకుని వస్తే రైతులకు మేలు జరుగనుంది. జిల్లాలోని తాంసి, ఆదిలాబాద్, జైనథ్ మండలాల రైతుల భూములకు సాగునీరు అందించేందుకు తాంసి మండలం వడ్డాడిలో 2004లో మత్తడివాగు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. 2008 ఆగస్టులో ప్రాజెక్టు పనులు పూర్తి అయ్యాయి. ఈ కాలువ ద్వారా వడ్డాడి, కప్పర్ల, బండలనాగాపూర్, జామిడి, చాందా-టి. సిర్సన్న, భోరజ్, సావర్‌గాం, తరోడ, మల్లాపూర్ భీంసరి, జందాపూర్ గ్రామాల్లోని 8500 ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంగా పనులు చేపట్టారు. ప్రాజెక్టు కుడికాలువ నిర్మాణంతో 1200 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనుంది. రైతులు పంటలు సాగుచేసే ప్రతి ఎకరానికి సాగునీరు అందించే దిశగా తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయి. ప్రాజెక్టుల ఆధునీకీకరణతో ఆయకట్టు భూములు సస్యశ్యామలంగా మారను న్నాయని రైతులు అంటున్నారు. రైతులు రెండు పంటలు సాగుచేసుకునే అవకాశాలుండడంతో ప్రభుత్వం ఈ కాలువ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఈ కాలువ నిర్మాణంతో తాంసి మండలం హస్నాపూర్, పొన్నారి, తలమడుగు మండలం ఖోడద్ గ్రామాలకు చెందిన రైతులకు ప్రయోజనం చేకూరనుంది.

# సుద్ద తరలింపులో రాయల్టీకి ఎగనామం?

## ఆదాయం కోల్పోతున్న సర్కార్

**వికారాబాద్,నేటిధాత్రి:**
సుద్దకు చాలామంది యజమానులు రాయల్టీ చెల్లించకుండా పరిశ్రమలకు తరలిస్తున్నారు. ఇలా చేయడంతో గనుల శాఖకు సమకూరాల్సిన ఆదాయం రాకుండా పోతోంది. ఇంత జరుగుతున్నా అధికారులు వేగంగా స్పందించడంలేదు. లీజు గడువు ఇంకా ఉండటంతో తమ గనులకు పక్కనే ఉన్న భూముల్లో తవ్వేస్తున్నారు. చిన్నతరహా ఖనిజాల పరిధిలోకి వచ్చే సుద్ద అక్రమ రవాణా తవ్వకాలు, రవాణా జిల్లాలో యథేచ్ఛగా సాగిపోతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. జిల్లాలోని గనుల నుంచి సుద్ద బయటికి వస్తోంది. అదేస్థాయిలో హైదరాబాద్, వికారాబాద్, మర్పల్లి, ఒగులాపూర్ గ్రామాల సమీపంలోని పరిశ్రమల తోపాటు కర్ణాటక, మహారాష్ట్రలోని పరిశ్రమలకు తరలుతోంది. ముఖ్యంగా మలేషియా, సింగపూర్ లకు తరలివెళ్లే సుద్దను చమురును శుద్ధి చేసేందుకు వాడుతున్నారు. ముఖ సౌందర్య వినియోగానికి సంబంధించిన ఉత్పత్తులు, ఎరువుల తయారీకి సైతం ఉపయోగపడుతుంది. దేశీయంగా మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాల్లో ఎరువుల తయారీలో వినియోగిస్తున్నారు. వికారాబాద్ జిల్లాలోని పెద్దేముల్ మండలం మారెపల్లి, ఇందోల్, ఒగులాపూర్, రుద్రారం, గోపాల్‌పూర్, తింసాన్‌పల్లి, మోమిన్‌పేట మండలం టేకులపల్లి, ధారూర్ మండలం జైదుపల్లి, మర్పల్లి మండలం కోట్‌మర్పల్లి గ్రామాల సమీపాల్లో లీజులు పొందిన సుద్దగనులు వందకు పైగా ఉన్నాయి. ఒక్కో గని విస్తీర్ణం ఎకరం నుంచి అయిదు ఎకరాల వరకు ఉంది. లీజు కాల పరిమితి పదేళ్లకు పైబడి ఉంటుంది. కూలీలు తవ్వకాలు జరిపితే గనుల్లోంచి ముడిసరకు నామమాత్రంగానే బయటికి వస్తుంది. ఇది తమకు గిట్టుబాటు కాదంటూ ఏకంగా జేసీబీలను వినియోగి న్నారు. ప్రతిరోజూ వందల కొద్దీ టన్నులను వెలికి తీస్తున్నారు. పదేళ్లలో వెలికి తీయాల్సిన సుద్దను కేవలం నెలల పరిధిలోనే పూర్తి చేస్తున్నారు. పగటివేళ గనుల్లోంచి జేసీబీలను వినియోగించి ముడిసుద్దను వెలికి తీస్తున్నారు. టిప్పర్లు, లారీల్లో నింపి సమీప వ్యవసాయ పొలాల్లో భారీగా నిలువ చేస్తున్నారు. పరిశ్రమల నుంచి వచ్చిన ఆర్డర్లను అనుగుణంగా రాత్రివేళల్లో లారీల్లో నింపి తరలిస్తున్నారు. ప్రతిరోజు డిమాండ్‌ను బట్టి వందల కొద్దీ లారీల్లో సుద్ద తరలిపోతోంది. సుద్ద ఖనిజం తరలింపుతో అక్రమ రవాణా విషయంలో విమర్శలు వెల్లు వెత్తడంతో అధికారులు స్పందించారు. అడపాదడపా దాడులుచేసి ఎలాంటి పత్రాలు లేకుండా సరకును తరలిస్తున్న లారీలను జప్తు చేసి జరిమానా విధించారు.

# కమ్యూనిస్టులకు కాలం చెల్లింది: బీజేపీ




**మహబూబ్‌నగర్,నేటిధాత్రి:**
కాంగ్రెస్, కమ్యూనిస్టులు తమ మౌలిక సిద్ధాంతాలు వదిలేసి రాజకీయం చేస్తున్నారని జాతీయ బిసి కమిషన్ సభ్యుడు, బిజెపినేత ఆచారి ఆరోపించారు. రాష్ట్రంలో బిఆర్‌ఎస్ పార్టీ ఉనికి కోల్పోయిందని, కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయ పార్టీగా బీజేపీ ఎదుగుతోందని చెప్పారు. రైతుల రుణమాఫీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదలలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. హామీల అమలుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వచ్చేందుకు బీజేపీ ప్రత్యేక ఉద్యమం చేపడుతుందని పేర్కొన్నారు. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆర్థిక సాయం అందించి ఆదుకుంటోందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం సాయం అందించటంతో పాటు గ్రామీణ వ్యవస్థలో సమూలు మార్పులు తెచ్చేందుకు పలు కార్యక్రమాలు చేపడుతోందన్నారు.




# ప్రాణాలు హరిస్తున్న వాయుకాలుష్యం

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:** వాయుకాలుష్యం కారణంగా 2021లో ప్రపంచవ్యాప్తంగా 81 లక్షల మంది ప్రాణాలు కోల్పోయినట్టు అమెరికాకు చెందిన హెల్త్ ఎఫెక్ట్స్ ఇన్‌స్టిట్యూట్ (హెచ్‌ఈఐ) సంస్థ వెలువరించిన తాజా నివేదికలో వెల్లడైంది. భారత్‌లో 21 లక్షలమంది మరణించినట్టు ఈ నివేదిక తెలిపింది. యునిసెఫ్‌తో కలిసి హెచ్‌ఈఐ ఈ పరిశోధన చేపట్టింది. దక్షిణ ఆసియాలో మరణాలకు వాయు కాలుష్యం ప్రధాన కారణంగా ఉన్నదని, తర్వాతి స్థానాల్లో అధిక రక్తపోటు, పొగాకు ఉన్నాయని తెలిపింది.





# సరికొత్తగా నలంద వర్సిటీ క్యాంపస్

**రాజ్‌గిర్, నేటిధాత్రి:**
ప్రాచీన ప్రపంచ చరిత్రలో ఘన కీర్తి కలిగిన నలంద విశ్వవిద్యాలయం విలసిల్లిన చోట కొత్తగా నిర్మించిన ఆ యూనివర్సిటీ క్యాంపస్‌ను ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం ప్రారంభించారు. బీహార్ గవర్నర్ అర్లేకర్, సీఎం నితీశ్ కుమార్, విదేశాంగ మంత్రి జైశంకర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకు ముందు కొద్ది సేపు ప్రధాని మోదీ వర్సిటీకి సమీపంలోని నలంద మహా విహారను సందర్శించారు. 2014 నుంచి నలంద యూనివర్సిటీ కార్యకలాపాలు కొనసాగిస్తున్నది. కొత్త క్యాంపస్ ప్రారంభోత్సవంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ భారత్‌ను అత్యాధునిక పరిశోధనలతో కూడిన ఉన్నత విద్యా వ్యవస్థ ద్వారా మళ్లీ అత్యంత ప్రముఖ జ్ఞాన కేంద్రంగా చూడాలనుకుంటున్నానని చెప్పారు. ఇందుకోసం దేశం చేస్తున్న ప్రయత్నాలు ఫలితాలను ఇవ్వడం ప్రారంభించాయని చెప్పారు. ఇటీవల క్యూఎస్ ర్యాంకింగ్స్‌లో 46 భారత విద్యా సంస్థలకు చోటు దక్కడం ఇందుకు నిదర్శనమన్నారు. పదేండ్ల క్రితం నాటితో పోలిస్తే దేశంలో అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు, ఐఐటీలు, ఐఐఎంల సంఖ్య పెరిగిందని తెలిపారు. పరిశోధనల కోసం కేంద్ర ప్రభుత్వం రూ. లక్ష కోట్లను కేటాయించిదని తెలిపారు.

# పుతిన్‌కు అరుదైన శునకాలను గిఫ్ట్ ఇచ్చిన కిమ్



**ప్యోంగ్‌యంగ్, నేటిధాత్రి:**
రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు అరుదైన కొరియన్ జాతి శునకాలను కిమ్ జాంగ్ ఉన్ గిఫ్ట్‌గా ఇచ్చారు. ప్యోంగ్‌యాం గ్‌లో చర్చలు జరిగిన సమయంలో ఇద్దరు నేతలు ఒకరి ఒకరు పలు రకాల బహుమతులను ఇచ్చి పుచ్చుకున్నారు. 2000 సంవత్సరం తర్వాత రష్యా అధ్యక్షుడు పుతిన్ తొలిసారి ఉత్తర కొరియా పర్యటించారు. ఆయన రెండు ఆసియా దేశాల పర్యటనలో ఉన్న విషయం తెలిసిందే. ఆర్థిక, భద్రతా, రాజకీయ అంశాలపై ఆ ఇద్దరు నేతలు చర్చించుకున్నారు. పుంగ్‌సన్ జాతికి చెందిన శునకాలను పుతిన్‌కు గిఫ్ట్ ఇచ్చారు. కొరియా ద్వీపకల్పంలో ఉత్తర దిక్కున్న కొండ ప్రాంతాల్లో పుంగ్‌సన్ జాతి శునకాలు నివసిస్తుంటాయి. మంచును తట్టుకునే చర్మం వాటికి ఉంటుంది. పెద్ద పెద్ద జంతువులను కూడా అవి ఢీకొట్టగలవు. కొరియాలో వీటిని హంటింగ్ డాగ్స్ వాడుతుంటారు. ప్యోంగ్‌యాంగ్‌లో భారీ ఎత్తున పుతిన్‌కు కిమ్ వెల్కమ్ పలికిన విషయం తెలిసిందే.



# నీట్ రద్దుపై కేంద్రం, ఎన్టీఏకు సుప్రీం నోటీసులు

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
నీట్-యూజీ 2024 పరీక్షలను రద్దు చేయాలని సుప్రీంకోర్టులో పిటీషన్లు దాఖలైన విషయం తెలిసిందే. ఆ కేసులో ఇవాళ కేంద్రం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీతో పాటు ఇతరులకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. నీట్ రద్దు చేయాలా అన్న అంశంపై వివరణ ఇవ్వాలని కోర్టు కోరింది. మెడికల్ ఎంట్రెన్స్ ఎగ్జామ్‌లో జరిగిన అవకతవకలపై కోర్టు ఆధ్వర్యంలో విచారణ జరగాలని సుప్రీం తెలిపింది. జస్టిస్ విక్రమ్ నాథ్, ఎస్వీఎన్ భట్టిలతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. నీట్ రద్దుపై వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను సుప్రీంకు మార్చాలని ఎన్టీఏ పిటీషన్ దాఖలు చేసింది. దీనిపై వివిధ పార్టీల నుంచి ధర్మాసనం వివరణ కోరింది. జూలై 8వ తేదీన మళ్లీ ఈ కేసులో విచారణ చేపట్టనున్నట్లు కోర్టు చెప్పింది. నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలని కొందరు విద్యార్థులు పెట్టుకున్న పిటీషన్‌పై కూడా కోర్టు విచారణ చేపట్టనున్నది. నీట్ నిర్వహణలో 0.001 శాతం నిర్లక్ష్యం ఉన్నా.. దాన్ని సరైన రీతిలో పరిష్కరించాలని సుప్రీం పేర్కొన్న విషయం తెలిసిందే. మే 5వ తేదీన జరిగిన నీట్ పరీక్ష పేపర్ లీకైనట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ పరీక్షలను 24 లక్షల మంది రాశారు.

# 34కి చేరిన నాటు సారా మృతులు




**డెస్క్, నేటిధాత్రి:** తమిళనాడు లోని కళ్లకురిచి లో నాటు సారా తాగిన ఘటనలో మృతుల సంఖ్య 34కు పెరిగింది. అస్వస్థతకు గురైన మరో 60 మందికిపైగా కళ్లకురిచి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో చికిత్స తీసుకుంటున్నారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మెరుగైన చికిత్స కోసం వారిని పుదుచ్చేరిలోని జిప్మర్ దవాఖానకు తరలించారు. ఈ ఘటనపై సీఎం స్టాలిన్ సీరియస్ అయ్యారు. ఈ మేరకు మృతుల కుటుంబాలకు నష్టపరిహారం ప్రకటించారు. మృతి చెందిన ఒక్కో బాధిత కుటుంబానికి రూ.10 లక్షలు, అదేవిధంగా చికిత్స పొందుతున్న వారికి రూ.50 వేల చొప్పున ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఈ ఘటనపై విచారణ జరిపేందుకు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి గోకుల్ దాస్ నేతృత్వంలో కమిటీని వేశారు. నాటు సారా అంశంపై విచారణ జరిపి మూడు నెలల్లో నివేదికను సమర్పించాలని ఆదేశించారు. ఘటనకు కారణమైన ఇద్దరు నిందితులను పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేశారు. వారి నుంచి 200 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా కళ్లకురిచి కలెక్టర్‌పై సీఎం బదిలీ వేటు వేశారు. జిల్లా ఎస్పీ సమయసింగ్ మీనాను సస్పెండ్ చేశారు. వీరితోపాటు మరో 9 మందిని కూడా సస్పెండ్ చేశారు. బాధితులకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు, పరిస్థితిని దగ్గరుండి పర్యవేక్షించాలని ఇద్దరు మంత్రులను ఆదేశించారు.

# భారత్‌కు గుడ్‌బై చెప్తున్న కోటీశ్వరులు


- మిలియనీర్లజి
- ఈ ఏడాది ఏకంగా 4,300 మంది రెడీ
- కేంద్రం ఏకపక్ష నిబంధనలే ప్రధాన కారణం

**డెస్క్, నేటిధాత్రి:**
పెట్టుబడులు పెట్టి, కంపెనీలు స్థాపించి వందలాది మందికి ఉపాధి కల్పించాల్సిన కోటీశ్వరులైన వ్యాపారులు భారత్‌ను వీడుతున్నారు. ఈ ఏడాది దాదాపు 4,300 మంది మిలియనీర్లు భారత్‌ను విడిచిపెట్టి విదేశాలకు వెళ్లనున్నారు. ఈ మేరకు హెన్లీ అండ్ పార్టనర్స్ రిపోర్టు-2024 పేర్కొన్నది. మిలియనీర్ల వలసలు ఎక్కువగా ఉన్న దేశాల జాబితాలో చైనా, యూకే వరుసగా తొలి రెండు స్థానాల్లో ఉండగా భారత్ మూడో స్థానంలో నిలవడం గమనార్హం.

## వలసలకు కారణాలేంటి?

దేశంలో నెలకొన్న పరిస్థితులు, కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం అమలుచేస్తున్న ఏకపక్ష విధానాలు, తీసుకొస్తున్న కొత్త నిబంధనల పట్ల విసుగెత్తే మిలియనీర్లు మాతృదేశాన్ని విడిచిపెట్టి బయటి దేశాలకు వలస వెళ్తున్నట్టు ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. దీంతోపాటు దేశంలో భద్రత, ఆర్థిక పరిస్థితులు, పన్ను ప్రయోజనాలు, వ్యాపారావకాశాలు, పిల్లలకు విద్యావకాశాలు, వైద్యం, జీవన ప్రమాణాలను బేరీజు వేసుకొన్న తర్వాతనే ఇండియన్ మిలియనీర్లు ఇతర దేశాలకు వలస వెళ్తున్నట్టు హెన్లీ నివేదిక వెల్లడించింది.

# గొడ్డళ్లు, కత్తులతో చైనా కోస్ట్‌గార్డ్ దాడి



**డెస్క్, నేటిధాత్రి:**
బీజింగ్ చైనా కోస్ట్‌గార్డ్ సిబ్బంది రెచ్చిపోయారు. ఫిలిప్పీన్ నేవీ బోట్లపై గొడ్డళ్లు, కత్తులతో దాడి చేశారు. ఫిలిప్పీన్ బోట్ల నుంచి రైఫిల్స్ ఇతర సామగ్రిని బలవంతంగా స్వాధీనం చేసుకున్నారు. దక్షిణ చైనా సముద్రంలో ఈ సంఘటన జరిగింది. ఫిలిప్పీన్స్ సమీపంలోని సెకండ్ థామస్ షోల్ ప్రాంతం తమదేనని ఎప్పటి నుంచో చైనా వాదిస్తోంది. అక్కడ మోహరించిన ఫిలిప్పీన్స్ నౌకా దళాలకు ఆహారం, ఆయుధాలు, ఇతర సామగ్రిని చేరవేస్తున్న ఫిలిప్పీన్స్ నేవీ బోట్లపై చైనా కోస్ట్‌గార్డ్ దళాలు దాడి చేశాయి. ఫిలిప్పీన్స్ నౌకాదళానికి చెందిన ఎయిర్ బోట్లను వారి బోట్లతో ఢీకొట్టారు. చైనా కోస్ట్‌గార్డ్ సిబ్బంది గొడ్డళ్లు, కత్తులు, సుత్తులతో ఫిలిప్పీన్స్ బోట్లను ధ్వంసం చేసేందుకు ప్రయత్నించారు. ఆ బోట్లలోని రైఫిల్స్, ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. కాగా, చైనా కోస్ట్‌గార్డు సిబ్బంది దాడిలో తమ నేవీ సిబ్బంది గాయపడ్డారని, ఒకరి బొటన వేలు తెగిందని ఫిలిప్పీన్స్ సాయుధ దళాధిపతి జనరల్ రోమియో బ్రానర్ జూనియర్ తెలిపారు. చైనా సైనికులు సముద్రపు దొంగల మాదిరిగా ప్రవర్తించినట్లు ఆరోపించారు. తమ బోట్ల నుంచి స్వాధీనం చేసుకున్న రైఫిల్స్, నేవిగేషన్ పరికరాలను తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. బోట్లకు జరిగిన నష్టానికి పరిహారం చెల్లించాలని కోరారు. ఒంటి చేతితో పోరాడి, ధైర్యసాహసాలు ప్రదర్శించిన నేవీ సిబ్బందిని ప్రశంసించారు. గాయపడిన నేవీ అధికారికి మెడల్‌ను బహూకరించారు. చైనా దాడికి సంబంధించిన వీడియో క్లిప్స్‌ను సోషల్ మీడియాలో షేర్ చేశారు.

# కశ్మీర్‌లోని అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జ్‌పై ట్రయల్ రన్

రియాసి: జమ్మూకశ్మీర్‌లో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జ్‌ను నిర్మించిన విషయం తెలిసిందే. రాంబన్‌జిల్లాలోని సంగల్‌దాన్, రియాసి మధ్య చీనాబ్ నదిపై రైల్వే బ్రిడ్జ్‌ను నిర్మించారు. ఆ బ్రిడ్జ్ ఇవాళ ట్రయల్ రన్ చేశారు. ఓ ప్యాసింజెర్ రైలును ఆ బ్రిడ్జ్ మీద నుంచి తీసుకెళ్లారు. త్వరలోనే ఈ బ్రిడ్జ్‌పై అధికారికంగా రైలు సేవలను ప్రారంభించనున్నారు.





# మిస్ ఏఐ టాప్-10లో భారత భామ

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
జారా శతావరి.. ఇప్పుడీ పేరు దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ అయింది. కృత్రిమ మేధా (ఏఐ) ద్వారా సృష్టించిన అందగత్తెల కోసం ప్రపంచంలోనే తొలిసారి 'ఫ్యాన్‌వ్యూ' సంస్థ నిర్వహిస్తున్న అందాల పోటీలో భారత్‌కు చెందిన శతావరి టాప్-10లోకి దూసుకెళ్లింది. యాడ్ ఏజెన్సీ వ్యవస్థాపకులు రాహుల్ చౌదరి ఈ ఏఐ సొగసరి సృష్టికర్త. జూన్ 2023 నుంచి పీఎంహెచ్ బయోకేర్ బ్రాండ్ అంబాసిడర్‌గా జారా వ్యవహరిస్తున్నది. నోయిడాకు చెందిన డిజిమోజో ఈ సర్వీసెస్ ఎల్‌ఎల్‌పీలో 'ఇన్‌ఫ్లుయెన్సర్ మార్కెటింగ్ టాలెంట్ మేనేజర్'గా చేరింది. ఏంటీ ఏఐ

## అందాల పోటీలు?

ఈ పోటీలో కృత్రిమ మోడళ్ల అందం, సాంకేతిక నైపుణ్యాలు, సామాజిక పేరు ప్రఖ్యాతుల ఆధారంగా ప్రతిభను అంచనా వేసి విజేతకు కిరీటం తొడుగుతారు.





# తారక్ దేవర నుంచి ఫియర్ సాంగ్ లిరికల్ వీడియో వచ్చేసింది

జూనియర్ ఎన్టీఆర్ టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం దేవర కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నాడు. పాన్ ఇండియా కథాంశంతో తెరకెక్కుతున్న ఈ మూవీ రెండు పార్టులుగా విడుదల కానుండగా.. దేవర పార్టు 1 సెప్టెంబర్ 27న గ్రాండ్‌గా విడుదల కానుంది. కాగా ఈ మూవీ నుంచి విడుదల చేసిన ఫస్ట్ సింగిల్ ఫియర్ సాంగ్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే యూట్యూబ్‌లో మిలియన్లకుపైగా వ్యూస్‌తో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. తాజాగా మేకర్స్ తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో ఫియర్ సాంగ్ లిరికల్ వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. గూస్‌బంప్స్ తెప్పించే విజువల్స్‌తో సినిమాకే హైలెట్‌గా సాగనున్నట్టు తాజా లిరికల్ వీడియో చెప్పకనే చెబుతోంది. అనిరుధ్ రవిచందర్ కంపోజిషన్‌లో వచ్చిన ఫియర్ సాంగ్ తాజా లిరికల్ వీడియో సాంగ్ యూట్యూబ్‌లో ఎలాంటి రికార్డులు క్రియేట్ చేస్తుందనేది చూడాలంటున్నారు సినీ జనాలు. ఫిషింగ్ హార్బర్ విలేజ్, పోర్ట్ మాఫియా బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న దేవర నుంచి గ్లింప్స్ రిలీజ్ చేయగా.. ఇప్పటికే నెట్టింటిని షేక్ చేస్తోంది. ఈ మూవీలో బాలీవుడ్ భామ జాన్వీకపూర్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. మరోవైపు దేవర ఒరిజినల్ సౌండ్ ట్రాక్ స్టన్నింగ్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో సెగలు పుట్టిస్తూ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. దేవరలో బాలీవుడ్ యాక్టర్ సైఫ్ అలీఖాన్ భైర పాత్రలో నటిస్తున్నాడు. ప్రకాశ్ రాజ్, షైన్ టామ్ ఛాకో, శ్రీకాంత్, మురళీ శర్మ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీనిఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై సుధాకర్ మిక్కిలినేని, కొసరాజు హరికృష్ణ, కల్యాణ్ రామ్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.




## నా పెద్ద కూతురును చూస్తుంటే గర్వంగా ఉంది



మెగాస్టార్ చిరంజీవి కూతురు సుస్మిత కొణిదెల నిర్మాణంలో వచ్చిన తాజా వెబ్ సిరీస్ 'పరువు'. గోల్డెన్ బాక్స్ ఎంటర్‌టైనమెంట్ బ్యానర్‌పై సుస్మిత కొణిదెల ఈ వెబ్ సిరీస్‌ను నిర్మించగా నివేదా పేతురాజ్, నరేష్ అగస్త్య నాగబాబు కీలక పాత్రలు పోషించారు. టాలీవుడ్ హీరోయిన్ నివేదా పేతురాజ్ కొన్ని రోజుల క్రితం పోలీసులతో గొడవపడినట్లు వీడియోలు వైరల్ అయిన విషయం తెలిసిందే. ఆ గొడవ అంతా ఈ వెబ్ సిరీస్ ప్రమోషన్స్‌లో భాగంగా చేసినదే. అయితే ఈ వెబ్ సిరీస్ ప్రముఖ ఓటీటీ వేదిక జీ5లో జూన్ 14 నుంచి స్ట్రీమింగ్ అవుతుంది. ఇక ఈ వెబ్ సిరీస్‌కు పాజిటివ్ టాక్ రావడంతో ఈ సిరీస్ చూసిన సినీ ప్రముఖులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఇదిలావుంటే తాజాగా పరువు వెబ్ సిరీస్‌ను చూసిన మెగాస్టార్ చిరంజీవి సోషల్ మీడియా వేదికగా స్పందించారు. పరువు చాలా పెద్ద సక్సెస్ అయింది. తెలుగు ఓటీటీలో అద్భుతమైన కంటెంట్‌ను ఇస్తున్న సుష్మిత కొణిదెలను చూస్తుంటే ఎంతో గర్వంగా ఉంది. నా ప్రియమైన సోదరుడు నాగబాబు అద్భుతంగా నటించారు" అని చిరు ట్వీట్ చేశారు. దీనితో పాటు ఒక చక్కటి ప్లాన్‌తో చందు బాడీ మాయం చేసి, ఆ జంట పడే తిప్పలు.. అదే విషయమై ఎమ్మెల్యే గారి పాట్లు.. చివరకి ఈ జంట తప్పించుకుందా? లేదా? అని సీజన్2లోనే చూడాలనుకుంటా అని తన ఎగ్జైట్‌మెంట్‌ను పంచుకున్నారు.


# క్లింకార ఫస్ట్ బర్త్‌డే





టాలీవుడ్ క్యూట్ కపుల్స్ రామ్ చరణ్ ఉపాసన దంపతుల ముద్దుల తనయ క్లింకార మొదటి పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా మెగా కుటుంబంలో మరోసారి పండగ వాతావరణం నెలకొంది. మెగా ప్రిన్సెస్ ఫస్ట్ బర్త్‌డే సందర్భంగా ఆ ఇంట సంబరాలు అంబరాన్నంటాయి. ఇదే సమయంలో క్లింకారకు పుట్టినరోజు శుభాకాంక్షలు కూడా వెల్లువెత్తుతున్నాయి. తన ముద్దుల కూతురి ఫస్ట్ బర్త్‌డే సందర్భంగా ఉపాసన ఓ ఎమోషనల్ వీడియో షేర్ చేసింది. 'నా ప్రియమైన క్లింకారకు పుట్టినరోజు శుభాకాంక్షలు. నీ రాక మా జీవితాల్లో మరింత సంతోషాన్ని తీసుకొచ్చింది' అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ఇక వీడియోలో చరణ్, ఉపాసన ఇద్దరూ ప్రెగ్నెన్సీ నుంచి బేబీ పుట్టేంతవరకూ వారి ఫీలింగ్స్‌ను అందులో వివరించారు. అలాగే ఉపాసన ఫ్యామిలీ.. చరణ్ ఫ్యామిలీ మెంబర్స్ క్లింకారా గురించి చెప్పుకొచ్చారు. 'ప్రతి ఒక్కరూ మా పిల్లల గురించి అడిగేవారు. పెళ్లైన 11 ఏళ్ల తర్వాత పాప జన్మించడం సంతోషంగా ఉంది. తనను ఫస్ట్ టైం ఎత్తుకున్నప్పుడు మర్చిపోలేని అనుభూతి' అంటూ పాపతో తన జర్నీ గురించి చెబుతూ చరణ్ ఎమోషనల్ అయ్యారు. ఇక వీడియోలో వారి పెళ్లి సహా ప్రెగ్నెన్సీ నుంచి పాప పుట్టిన తర్వాత బారసాల వరకూ మధురమైన క్షణాలను చూపించారు. ప్రస్తుతం ఈ వీడియో తెగ వైరల్ అవుతోంది.

## సందీప్‌కిషన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్



సందీప్‌కిషన్ 30వ చిత్రం రెగ్యులర్ షూటింగ్ బుధవారం హైదరాబాద్‌లో మొదలైంది. త్రినాధరావు నక్కిన దర్శకత్వంలో రాజేష్ దండా నిర్మిస్తున్న ఈ చిత్రం కొద్ది రోజుల క్రితమే లాంఛనంగా ప్రారంభోత్సవం జరుపుకున్న విషయం తెలిసిందే. 'కుటుంబ అనుబంధాలు, ప్రేమ, కామెడీ అంశాల కలబోతగా తెరకెక్కిస్తున్న చక్కటి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఇది. సందీప్‌కిషన్‌ను మునుపెన్నడూ చూడని సరికొత్త పంథాలో ఆవిష్కరిస్తుంది. సంగీతానికి చాలా ప్రాధాన్యత ఉంటుంది. దర్శకుడు త్రినాధ రావు నక్కిన తనదైన శైలి అంశాలతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు' అని చిత్ర బృందం పేర్కొంది. ఈ చిత్రానికి కెమెరా: నిజార్ షఫీ, సంగీతం: లియోన్ జేమ్స్, నిర్మాణ సంస్థ: ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్, కథ, స్క్రీన్‌ప్లే, సంభాషణలు: ప్రసన్న కుమార్ బెజవాడ, దర్శకత్వం: త్రినాధ రావు నక్కిన.

# ఆ విషయంలో తగ్గేదేలేదంటున్న మంగళూరు సోయగం

ఒకప్పుడు తెలుగు అగ్ర కథానాయికల్లో ఒకరిగా చెలామణి అయ్యింది మంగళూరు సోయగం పూజా హెగ్డే. వరుసగా భారీ చిత్రాల్లో అవకాశాలు సంపాదించుకొని సత్తా చాటింది. అయితే గత కొంతకాలగా ఈ భామకు అదృష్టం కలిసి రావడం లేదు. తెలుగు, హిందీ భాషల్లో ఆమె నటించిన చిత్రాలు పరాజయం పాలవడంతో రేసులో పూర్తిగా వెనకబడింది. అయితే తమిళంలో ఇటీవలే సూర్య చిత్రంలో అవకాశాన్ని దక్కించుకొని అందరిని ఆశ్చర్యపరిచింది. ఈ సినిమా తనకు పూర్వ వైభవాన్ని తీసుకొస్తుందనే ఆశాభావంతో ఉంది పూజాహెగ్డే. కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వంలో పీరియాడిక్ డ్రామాగా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా కోసం పూజాహెగ్డే రెమ్యునరేషన్‌ను పెంచినట్లు తెలిసింది. గతంలో ఒక్కో సినిమాకు మూడు కోట్ల రెమ్యునరేషన్ అందుకుంది పూజాహెగ్డే. అయితే సూర్య సినిమాకు మాత్రం నాలుగు కోట్లకు పైగా ఛార్జ్ చేస్తున్నదని తెలిసింది. పీరియాడిక్ కథతో తెరకెక్కుతున్న ఈ సినిమాలో కథానాయిక పాత్రకు చాలా ప్రాధాన్యత ఉంటుందని, డేట్స్ కూడా పెద్ద మొత్తంలో కేటాయించాల్సి రావడంతో పూజాహెగ్డే రెమ్యునరేషన్ పెంచిందని అంటున్నారు. అవకాశాలు తగ్గిపోయినా పారితోషికం విషయంలో ఏమాత్రం తగ్గేదేలేదన్నది పూజాహెగ్డే నిర్ణయమని ఆమె సన్నిహితులు అంటున్నారు. ఈ చిత్రాన్ని కార్తీక్ సుబ్బరాజ్, కల్యాణ్ సుబ్రమణియం, సూర్య, జ్యోతిక నిర్మిస్తున్నారు. త్వరలో టైటిల్‌ను ప్రకటించబోతున్నారు.



టాలీవుడ్ నుంచి వస్తున్న మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ కల్కి 2898 ఏడీ నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వైజయంతీ మూవీస్ తెరకెక్కిస్తోన్న ఈ చిత్రం తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో థియేటర్లలో ప్రపంచవ్యాప్తంగా జూన్ 27న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ముంబైలో బుధవారం సాయంత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు.


## ప్రభాస్ తినిపించడం వలనే ఇలా అయ్యాను

ఇక ఈ ఈవెంట్‌లో ప్రభాస్‌తో పాటు అమితాబ్‌బచ్చన్ కమల్ హాసన్, దీపికాపదుకొణె రానా దగ్గుబాటి ఇతర నటీనటులు వచ్చి సందడి చేశారు. అయితే ఈవెంట్‌లో భాగంగా దీపికా ప్రభాస్ మీదా చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.









## బుమ్రాకు వీరాభిమానిని



బార్బడోస్: వెస్టిండీస్ దిగ్గజ బౌలర్ కర్ట్లీ ఆంబ్రోస్ ఈ తరం క్రికెటర్లకు గుర్తుండకపోవచ్చు. ఒకప్పుడు అజేయ జట్టుగా విండీస్ ఆధిపత్యం చెలాయించిన రోజుల్లో ఆ జట్టుకు ఆంబ్రోస్ కీలక బౌలర్‌గా నిలిచాడు. ఆ లెజెండరీ బౌలర్‌కు ఇండియాన్ బౌలర్ బుమ్రా అంటే చాలా ఇష్టం. బ్రుమాకు తాను వీరాభిమానిని అని ఆంబ్రోస్ తెలిపాడు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన టెలిఫోన్ ఇంటర్వ్యూలో ఆంబ్రోస్ తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. బుమ్రా తన బౌలింగ్ యాక్షన్‌ను మార్చుకోవాల్సిన అవసరం లేదని, ఒకవేళ గాయం అయితే తప్ప ఎటువంటి మార్పు అవసరం లేదన్నాడు. బుమ్రా గురించి మీకో విషయం చెబుతానని, అతనికి నేను ఓ అభిమానిని అని, అతన్ని తొలిసారి చూసిన క్షణం నుంచి ఫ్యాన్‌గా మారిపోయానని, యాక్షన్ భిన్నంగా ఉన్నా.. చాలా ప్రభావంతమైన బౌలింగ్ చేస్తుంటాడని, అతనిలో ఆ ట్యాలెంట్ నచ్చిందని ఆంబ్రోస్ పేర్కొన్నాడు. సంప్రదాయ ఫాస్ట్ బౌలర్లకు భిన్నంగా బుమ్రా ఉంటాడని, ఇండియాకు అతను ఎంతో చేశాడని, అన్ని ఫార్మాట్లలో ఇప్పటికీ అతను మెరుగ్గా రాణిస్తున్నాడని, ఆంటిగ్వాకు వచ్చిన సమయంలో అతన్ని పలుమార్లు కలిసినట్లు ఆంబ్రోస్ తెలిపాడు. బుమ్రా బౌలింగ్‌ను తాను ఎప్పుడూ ఎంజాయ్ చేసినట్లు ఆంబ్రోస్ చెప్పాడు.

# లండన్ 'టవర్ బ్రిడ్జి'పై టెన్నిస్ దిగ్గజం

ప్రపంచ టెన్నిస్‌ను రెండు దశాబ్దాల పాటు ఏలిన రోజర్ ఫెదరర్ ఆటే కాదు జీవితమూ స్ఫూర్తిదాయకమే. తన సొగసైన ఆటతో దిగ్గజంగా పేరొందిన ఫెదరర్ మళ్లీ అభిమానుల ముందుకు వచ్చాడు. ఈసారి అతడు కోర్టులో రాకెట్ పట్టుకొని రాలేదు. తన కెరీర్‌లోని చివరి 12 రోజులు ఎలా గడిచాయో చెప్పడానికి వచ్చేశాడు. అవును.. రెండేండ్ల క్రితం ఆటకు వీడ్కోలు పలికిన ఫెదరర్‌పై అమెజాన్ ప్రైమ్ రూపొందించిన 'ఫెదరర్ ట్వెల్ ఫైనల్ డేస్' డాక్యుమెంటరీ విడుదలైంది. ఈ సందర్భంగా లండన్ టవర్ బ్రిడ్జి పై ఈ లెజెండరీ ఆటగాడి డాక్యుమెంటరీని ఆవిష్కరించారు. ఫెదరర్ జీవితంలోని అద్భుత క్షణాలను డిస్‌ప్లేపై ప్రదర్శించారు. విద్యుత్ కాంతుల వెలుగులో ఫెదరర్ విజయ ప్రస్థానాన్ని చూసిన అభిమానులు సంతోషం పట్టలేకపోయారు. తన డాక్యుమెంటరీ ప్రమోషన్‌లో భాగంగా ఫెదరర్ ఈమధ్య పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'ఒక ఆటగాడి తన కెరీర్‌కు వీడ్కోలు పలకడం అనేది ఓరకంగా అంతిమ యాత్ర లాంటిది. అదొక గొప్ప ఫీలింగ్. మీరు పూర్తిగా స్పృహతోనే ఉంటారు. కానీ, అప్పుడు జరుగుతన్నవన్నీ స్లో మోషన్‌లో మసకగా మసకగా అనిపిస్తాయి' అని ఫెదరర్ అన్నాడు. గ్రాస్ కోర్టు కింగ్ స్విట్జర్‌లాండ్‌కు చెందిన ఫెదరర్ టెన్నిస్‌పై చెరగని ముద్ర వేశాడు. 'గ్రాస్ కోర్టు కింగ్'గా ఓ వెలుగు వెలిగాడు. అయితే.. రఫెల్ నాదల్ నొవాక్ జకోవిచ్, ఆండీ ముర్రేలు ఎంట్రీ ఇవ్వడంతో ఫెదరర్ ఏకఛత్రాధిపత్యానికి చెక్ పడింది. చివరకు 2022లో లావెర్ కప్ అనంతరం కన్నీటిపర్యంతమవుతూ తనకెంతో ఇష్టమైన ఆటకు ఫెదరర్ రిటైర్మెంట్ ప్రకటించాడు. అక్కడితో టెన్నిస్‌లో ఓ శకం ముగిసిపోయింది. కెరీర్‌లో 20 గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు కొల్లగొట్టిన ఫెదరర్ అత్యధిక ట్రోఫీ వీరుల జాబితాలో మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. సెర్బియా స్టార్ నొవాక్ జకోవిచ్(24), రఫెల్ నాదల్(22)లు ఒకటి, రెండు స్థానాల్లో ఉన్నారు.

# సొంతగడ్డపై

## టీమిండియా 2024-25 షెడ్యూల్..!



పొట్టి ప్రపంచకప్ ట్రోఫీలో అదరగొడుతున్న టీమిండియా త్వరలోనే సొంతగడ్డపై వరుసపెట్టి మ్యాచ్‌లు ఆడనుంది. భారత జట్టు స్వదేశంలో 2024-25 సీజన్‌లో భాగంగా ఆడనున్న అంతర్జాతీయ మ్యాచ్‌ల షెడ్యూల్ వచ్చేసింది. టీమిండియా ఏ జట్టుతో ఎన్ని మ్యాచ్‌లు ఆడుతుంది? అనే వివరాలను గురువారం భారత క్రికెట్ బోర్డు వెల్లడించింది. సెప్టెంబర్ 19 వ తేదీతో సీజన్ ఆరంభం కానుందని బీసీసీఐ ప్రకటనలో తెలిపింది. సీజన్ తొలి ఫైట్‌లో భాగంగా బంగ్లాదేశ్‌తో రోహిత్ శర్మ సారథ్యంలోని టీమిండియా టెస్టు సిరీస్ ఆడనుంది. అనంతరం ఇరుజట్ల మధ్య మూడు టీ20ల సిరీస్ జరుగనుంది. అక్టోబర్ 12న జరిగే భారత్, బంగ్లా ఆఖరి పొట్టి పోరుకు హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం వేదిక కానుంది. ఆ తర్వాత న్యూజిలాండ్ జట్టు భారత పర్యటనకు రానుంది. అక్టోబర్ 16 నుంచి నవంబర్ 15 వరకూ జరిగే మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో కివీస్ తలపడనుంది.

ఇవి ముగియగానే.. ఇంగ్లండ్ జట్టు టీ20, వన్డే సిరీస్ కోసం భారత్‌లో అడుగుపెట్టనుంది. 2025 జనవరి 22 నుంచి ఫిబ్రవరి 12 వరకూ జరిగే ఈ రెండు ఫార్మాట్ల సిరీస్‌లో టీమిండియాకు ఇంగ్లీష్ జట్టు సవాల్ విసరనుంది.

బంగ్లాదేశ్ సిరీస్ : తొలి టెస్టు చెన్నై వేదికగా సెప్టెంబర్ 19 నుంచి 24.
రెండో టెస్టు సెప్టెంబర్ 27 నుంచి అక్టోబర్ 1.
టీ20 సిరీస్‌లో మొదటి మ్యాచ్ ధర్మశాలలో అక్టోబర్ 6.
రెండో మ్యాచ్ అక్టోబర్ 9న ఢిల్లీలో.
మూడో టీ20 అక్టోబర్ 12న హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో.
న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్.. బెంగళూరు వేదికగా తొలి టెస్టు అక్టోబర్ 16 నుంచి అక్టోబర్ 20 వరకూ.
పుణే వేదికగా అక్టోబర్ 24 నుంచి 28వ తేదీ వరకూ.
మూడో టెస్టు నవంబర్ 1 నుంచి 5వ తేదీ వరకూ ముంబైలో.
ఇంగ్లండ్‌తో వన్డే, టీ20 సిరీస్.. 2025 జనవరి 22న చెన్నైలో తొలి టీ20. కోల్‌కతా వేదికగా జనవరి 25న రెండో టీ20. జనవరి 28న రాజ్‌కోట్‌లో మూడో టీ20. జనవరి 31న పుణేలో, ఫిబ్రవరి 2న ముంబై వేదికగా నాలుగో, ఐదో టీ20 మ్యాచ్‌లు జరుగనున్నాయి. అనంతరం ఫిబ్రవరి 6న నాగ్‌పూర్ మ్యాచ్‌తో వన్డే సిరీస్ షురూ కానుంది. కటక్ వేదికగా ఫిబ్రవరి 9న రెండో వన్డే, అక్టోబర్ 12న అహ్మదాబాద్ వేదికగా మూడో వన్డే జరుగనున్నాయి.

## రేగన్ స్మిత్ ప్రపంచ రికార్డు




ఇండియానాపోలిస్: అమెరికన్ స్విమ్మర్ రేగన్ స్మిత్ 100 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లో ప్రపంచ రికార్డు సృష్టించింది. యూఎస్ ఒలింపిక్ ట్రయల్స్‌లో భాగంగా.. మంగళవారం రాత్రి జరిగిన ఈవెంట్‌లో 22 ఏండ్ల రేగన్.. 57.13 సెకన్లలోనే గమ్యాన్ని చేరుకుంది. తద్వారా ఏడాది క్రితం ఆస్ట్రేలియా స్విమ్మర్ కైలీ మెక్‌కియోన్ నెలకొల్పిన 57.33 సెకన్ల రికార్డు కనుమరుగైంది.

## కెప్టెన్సీకి కేన్ విలియమ్సన్ గుడ్‌బై



క్రిస్ట్‌చర్చ్: న్యూజిలాండ్ క్రికెట్ జట్టు పరిమిత ఓవర్ల సారథి కేన్ విలియమ్సన్ కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు. టీ20 ప్రపంచకప్‌లో భారీ ఆశలతో బరిలోకి దిగిన ఆ జట్టు నిరాశజనక ప్రదర్శనలతో గ్రూపు దశలోనే నిష్క్రమించిన నేపథ్యంలో అతడు సారథ్య పగ్గాలను వదిలేశాడు. రెండేండ్ల క్రితమే టెస్టు జట్టు సారథ్యాన్ని వదులుకున్న విలియమ్సన్.. తాజాగా వైట్‌బాల్ కెప్టెన్సీ బాధ్యతల నుంచీ వైదొలిగాడు. సారథిగా తప్పుకున్న అతడు.. 2024-25 సీజన్‌లో సెంట్రల్ కాంట్రాక్టునూ వదులుకోవడం గమనార్హం. కుటుంబంతో మరింత సమయం గడిపేందుకే కాంట్రాక్టును తిరస్కరించినా వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ)నకు అందుబాటులో ఉంటానని అతడు వెల్లడించాడు. 2016లో కెప్టెన్సీ పగ్గాలు అందుకున్న విలియమ్సన్ సారథ్యంలో కివీస్ 40 టెస్టులు, 91వన్డేలు, 75 టీ20లు ఆడింది. అతడి హయాంలోనే 2019 వన్డే ప్రపంచకప్, 2021 టీ20 ప్రపంచకప్‌లలో న్యూజిలాండ్ ఫైనల్‌కు చేరింది. 2021లో ఐసీసీ తొలిసారిగా నిర్వహించిన డబ్ల్యూటీసీ టైటిల్ విజేతగా నిలిచింది.



# ధృతరాష్ట్రుడు

ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive

# కళ్లు తెరిచాడు?

## "అల్లం" జర్నలిస్టులకు "మేలుచేస్తాడా"!





- ఖమ్మంలో అల్లం గ(బ)ట్టి ప్రతిజ్ఞ!
- పదేళ్లకు ఇండ్లు గుర్తొచ్చాయా!
- జర్నలిస్టు సమస్యల మీద పోరాటం చేస్తావా!
- అక్రిడిటేషన్లు ఇప్పించలేని అసమర్థుడు అల్లం!



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

- తెలంగాణలో ఆంధ్రా పత్రికలకు పెద్ద పీట వేసినప్పుడు ఏడున్నావ్!
- ఎందుకూ పనికి రాని పత్రికలను అప్ గ్రేడ్ చేసినప్పుడు ఏం చేశావ్.
- నికార్సైన తెలంగాణ పత్రికలను బతికించాలన్న సోయి లేదు.
- బీఆర్ఎస్ ను దుమ్మెత్తి పోస్తుంటే గుడ్లప్పగించి చూశావు.
- ప్రభుత్వ పథకాలను ఏనాడైనా రాశావా!
- జర్నలిస్టులలో అవగాహన కల్పించావా!

- అకాడమీ ద్వారా ఎంతమంది జర్నలిస్టులకు మేలు చేశావు.
- బీఆర్ఎస్ కు ఏనాడైనా అండగా నిలిచావా!
- జర్నలిస్టు సంక్షేమం పట్టించుకున్నావా?
- కనీసం జర్నలిస్టుల హెల్త్ కార్డుల అమలు జరిగేలా చూశావా!
- వడ్డించే అవకాశం వున్నప్పుడు దాక్కున్నావు.
- జర్నలిస్టుల అండగా నిలవాల్సిన సమయంలో కళ్లు మూసుకున్నావు.
- కుర్చీలో కూర్చొని కుయ్యి మనని అల్లం ఉద్ధరిస్తాడా!
- పదవి కోసం పాకులాడే అల్లం జర్నలిస్టులకు మేలు చేస్తాడా!
- కుర్చీ పట్టుకొని వేళాడిన వ్యక్తి మాటలు నమ్మమంటారా!
- తెలంగాణ పత్రికలకు అన్యాయం చేసిందే అల్లం.
- కళ్లు మూసుకొని జపం చేశావా!
- జర్నలిస్టులకు అండగా నిలిచింది లేదు.
- జర్నలిస్టులకు మేలు చేసింది లేదు.
- ఉద్యమం పేరు చెప్పి పబ్బం గడుకొన్నావు.
- పదేళ్లు పదవి పట్టుకొని వేళాడావు.
- తీయాల్సిన సమయంలో ముసుగు కప్పుకున్నావు.
- ఇప్పుడు అల్లం కళ్లు తెరిచినా ఎవరూ నమ్మరు.

హైదరాబాద్,నేటిధాత్రి:

అభినవ ధృతరాష్ట్రుడు కళ్లు తెరిచాడు? హఠాత్తుగా పదేళ్ల తర్వాత నిద్ర లేచాడు? ఏమైంది నా సామ్రాజం? ఎటు పోయింది నా మంది మార్భలం? ఏం జరగుతోంది నా రాజ్యంలో? జర్నలిస్టులు ఇబ్బంది పడుతున్నారా? ఇండ్లు లేక బాధపడుతున్నారా? హెల్త్ కార్డులు పనిచేయక ఆగమౌతున్నారా? కనీసం అక్రిడిటేషన్లు లేక గుర్తింపు కోల్పోతున్నారా? తెలంగాణ పత్రికలు గోసపడుతున్నాయా? అయితే పదండి? పదండి!! ముందుకు పోరాటం చేద్దాం? ఉద్యమాలు చేద్దాం? మన హక్కుల కోసం పోరాటం చేద్దాం? నేను ముందుండి కొట్లాడుతా? అందరికన్నా ముందు నేనే గళం విప్పుతా? ప్రభుత్వం మీద యుద్ధం చేస్తా? ఈ మాటలు వింటే నవ్వొస్తుందా? కడుపార నవ్వుకోండి! అల్లం నారాయణను చూసి జాలి పడండి! కోపం తెచ్చుకోకండి!!అలాగే వుంటుంది. కొందరి మాటలు..చేతలు! పదేళ్ల తర్వాత అల్లం నారాయణకు మెలుకు వచ్చినట్లుంది. తెలంగాణ కొత్తగా కనిపిస్తోంది. అలా అప్పుడప్పుడు నేను నాయకుడిని అని గుర్తు తనకు తాను గుర్తుకు తెచ్చుకోవడానికో...నేను నాయకుడిని ఒకడినున్నానని జనానికి చెప్పడానికో ఇలాంటి మాటలు చెబుతుంటారు. తన ఉనికిని కాపాడుకోవడానికి ప్రయత్నం చేస్తుంటారు? ముందుగా అల్లం నారాయణ ఒక క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం వుంది. అల్లం నారాయణ జర్నలిస్టు నాయకుడా? లేక కేవలం తెలంగాణ ఉద్యమ కారుడా? ఇది జర్నలిస్టులకు అర్థం కావాల్సిన అవసరం వుంది. ఎందుకంటే తెలంగాణ ఉద్యమం పేరుతోనే వెలుగులోకి వచ్చిన నాయకుడు అల్లం నారాయణ. మరి ఉమ్మడి రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యల కోసం ఏనాడు పోరాటం చేసింది లేదు. తాను చెప్పుకుంటాడామో! కాని జర్నలిస్టులు అంగీకరించాల్సిన అవసరం వుంది. ఎందుకంటే పద్నాలుగేళ్ల తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ జర్నలిస్టులకు ఆనాడు పోరాటం చేసి అల్లం నారాయణ అందించిన ఫలాలు లేవు. తెలంగాణ పత్రికల మనుగడకు ఆయన చేసిన సాయం లేదు.

### తెలంగాణ పత్రికల మనుగడ కోసం పోరాటం చేసింది అసలే లేదు.

ఆయన దృష్టిలో తెలంగాణ పత్రికలు పత్రికలే కావు. కనీసం కరపత్రికలు కూడా కావు. తెలంగాణలో ఆంద్రా పత్రికల పెత్తనాన్ని ఆయన ఆయా పత్రికల్లో పనిచేసినప్పుడు ప్రశ్నించిందిలేదు. నమస్తే తెలంగాణకు వచ్చిన తర్వాత కూడా ఆయన జర్నలిస్టుల సమస్యలు పట్టించుకున్నది లేదు. తెలంగాణ ఉద్యమ ప్రస్థానంలో జర్నలిస్టుగా గుర్తింపు కోసం పాకులాడడంతప్ప జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేసింది లేదు. తెలంగాణ వచ్చిన తర్వాత మీడియా అకాడమీ ఛైర్మన్‌గా తెలంగాణ పత్రికలకు ఏదైనా సాయం చేశాడా? అంటే అదీ లేదు. అకాడమీ ద్వారా కొత్త జర్నలిజానికి ఊపిరి పోశాడా? అంటే అది కూడా లేదు. పదేళ్ల కాలంలో ఏనాడైనా జర్నలిస్టుల మహాసభలు పెద్దఎత్తున నిర్వహించాడా అంటే ఒక్కటీ లేదు. ఆ సభలకు ఏ ఒక్కనాడైనా కేసిఆర్ రప్పించాడా? లేదు! కనీసం మంత్రులను పిలిపించాడా? లేదూ! సభలే పెట్టనప్పుడు ఈ ప్రశ్న ఉత్పన్నమేకాదు! మరి ఏం చేసినట్లు? తెలంగాణ జర్నలిస్టులను ఎప్పుడైనా దేశంలోని ఇతర రాష్ట్రాలలో అధ్యయనం కోసం పంపించావా? అదీ లేదు. కనీసం అల్లం నారాయణైనా తెలంగాణ రాష్ట్ర స్థితి గతులపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేశాడా? అంటే అదీ లేదు. జర్నలిస్టుల కోసం ఏటా అధ్యయన సదస్సులు ఏర్పాటు చేసిన దాఖలాలు లేవు. పదేళ్ల పాటు అకాడమీ ఛైర్మన్‌గా వుండి ఏం చేసినట్లు? ఫలానా జిల్లాలో వున్న జర్నలిస్టులందరకీ ఇండ్లు ఇప్పించావా? లేదు! జర్నలిస్టులకు ఇచ్చిన హెల్త్ కార్డులు పనిచేసేలా ప్రభుత్వాన్ని ఒప్పించావా? అదీ లేదు. పదేళ్ల కాలంలో ఒక్కసారైనా కేసిఆర్‌తో కలిసి చర్చలు జరిపావా? జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించావా? జర్నలిస్టుల సమస్యల మీద అధ్యయనం చేశావా? ఇందులో ఏ ఒక్కటికీ అల్లం దగ్గర సమాదానం లేదు. పదేళ్లపాటు అకాడమీ ఛైర్మన్‌గా వుండి దేశంలో ఏ రాష్ట్రంలో జర్నలిస్టులకే లేని ప్రత్యేక సదుపాయాలు తెలంగాణకు సాధించావా? ఇప్పుడు పోరాటం చేస్తావా? జర్నలిస్టులను నమ్మమంటావా? అప్పుడో ఇప్పుడో కేటిఆర్‌తో కలవడం, మాట్లాడినట్లు,సమస్యలు తీరినట్లు ప్రెస్‌నోట్లు పంపించి చేతులు దులుపుకోవడం తప్ప ఏం చేసినట్లు? తెలంగాణ పత్రికలకు కనీసం అక్రిడిటేషన్లు ఇప్పించేందుకు చొరవ తీసుకున్నది లేదు. కనీసం పదేళ్లలో ఎంపానల్ మెంట్లు కూడా పూర్తి చేయలేదు. నికార్సైన తెలంగాణ పత్రికలను గ్రేడ్‌లు ఇప్పించలేదు.

### ఆంధ్రా మీడియాలో పనిచేస్తున్న తెలంగాణ జర్నలిస్టులను రాత్రికిరాత్రి రోడ్డు మీద పడేస్తే ప్రశ్నించలేదు.

వారికి అండగా నిలవలేదు. ఈ పదేళ్ల కాలంలో ఎన్నొ ఛానళ్లు మూత పడ్డాయి. అందులో పనిచేసి ఎంతో మంది జర్నలిస్టులు రోడ్డున పడ్డారు. వారికి న్యాయం జరిగేందుకు ఏనాడైనా ఆయా యాజమాన్యాలతో చర్చలు జరిపావా? జర్నలిస్టులకు న్యాయం చేశావా? సాక్షి లాంటి పత్రికలో రాత్రికి రాత్రి జర్నలిస్టులను తొలగిస్తే ఏం చేశావు? సాక్ష్యాత్తు నమస్తే తెలంగాణలో కూడా ఇదే పరిస్థితి ఎదురైతే మాట్లాడిన సందర్భం వుందా? జీతాలు పెంచమని అడిగిన పాపానికి నమస్తే తెలంగాణ నుంచి జర్నలిస్టులను తొలగిస్తే వారికి అండగా నిలబడ్డావా? జర్నలిస్టు సమాజానికి ఏం చేసినట్లు? పదేళ్ల పాటు బిఆర్ఎస్ పార్టీ గుర్తించి పదవి ఇస్తే కనీసం పార్టీ కోసమేమైనా చేశావా? పార్టీకి ఇండగా నిలబడ్డావా? ఏనాడైనా బైటకు వచ్చి మీడియా సమావేశం ఏర్పాటు చేశావా? పదవిలో వుండి ఏ పార్టీకి వత్తాసు పలకొద్దనే నిబందన వుందని తప్పించుకునే ప్రయత్నం చేశావా? ఒకప్పుడు స్పీకర్లు ఎక్కడా రాజకీయాలు చేసేవారు కాదు? కాలం మారింది? వారు కూడా రాజకీయాలు మాట్లాడుతున్నారు. గవర్నర్లు కూడా రాజకీయాల్లో వేలు పెడుతున్నారు. జర్నలిస్టు అకాడమీ ఛైర్మన్‌గా వుండి కనీసం జర్నలిస్టుసమస్యల మీద కూడా మాట్లాడలేని అల్లం నారాయణ ఇప్పుడు చిలకపలుకులు పలుకుతుంటే వినమంటారా? అమాయకులైన జర్నలిస్టులు నమ్మమంటారా? కేసిఆర్ పాలనతో తెలంగాణ ఆగమైందని అటు రాజకీయ పార్టీలు, ఇటు ఆంధ్రా మీడియా ప్రశ్నలు వేసినప్పుడు నిజానిజాలు చెప్పే జర్నలిస్టుగా ఏం చేసినట్లు? తెలంగాణ పత్రికలతోనైనా సంప్రదించి తెలంగాణ ప్రగతి మీద వార్తలు రాయించావా? కనీసం రాసిన నేటిధాత్రిలాంటి పత్రికలను గుర్తించావా? నిత్యం నేటిధాత్రి తెలంగాణ ప్రగతిని ఆవర్కిరిస్తుంటే చూడలేదా? నేటిధాత్రి నీ కంటికి పత్రికలా కనిపించలేదా? ఆంధ్రా పత్రికలు తెలంగాణ మీద విషం చిమ్ముతుంటే కళ్లు మూసుకున్నావు. తెలంగాణ ప్రగతి మీద, గతంలో జరిగిన విధ్వంసం మీద, తెలంగాణ కనిపిస్తున్న వెలుగుల మీద నేటిదాత్రి వర్తాలు కనిపించలేదా? పదేళ్ల పాటు కుర్చీలో కూర్చొవడానికి, పదే పదే పదవికాపాడుకోవడానికి మాత్రం కేసిఆర్ అప్పాయింటుమెంటు ఇచ్చాడా? జర్నలిస్టుల సమస్యల మీద మాట్లాడడానికిమాత్రం సమయం ఇవ్వలేదా?

### కొత ప్రభుత్వం వచ్చి పట్టుమని ఆరు నెలలు కూడా కాలేదు.

ఈ ఆరు నెలల్లో నాలుగు నెలలు ఎన్నికల కోడ్‌తోనే పుణ్య కాలం గడచింది. ఈ ఆరు నెలల్లోనే జర్నలిస్టుల సమస్యలు ఆగిపోయాయా? పదేళ్లలో కనిపించని జర్నలిస్టు సమస్యలు అల్లం నారాయణకు మెలుకవ రాగానే కనిపించాయా? కనీసం జనం నవ్వుతారన్న సోయి కూడా లేకుండాపోయిందా? అల్లం అకాడమీ ఛైర్మన్‌గా వున్నప్పుడు కనీసం సమాచార శాఖ బాధ్యతలు ప్రత్యేకంగా ఓ మంత్రికి ఇవ్వమని డిమాండ్ చేసిన సందర్భం కూడ లేదు. ఇప్పుడు సమచార శాఖ మంత్రివున్నారు. నిత్యం జర్నలిస్టులతో కలుస్తున్నారు. జర్నలిస్టుల సమస్యలు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వింటున్నారు. ఇలాంటి సమయంలో అల్లం లాంటి వాళ్లు మాట్లాడడం కన్నా, మౌనంగా వుండడమేమేలు. పదేళ్లు ఉలుకూ పలుకు లేని అల్లం ఏది మాట్లాడిన అవి చెల్లని మాటలే అవుతాయి. తన పదవి కోసం జర్నలిస్టుల ఆత్మగౌరవం తాకట్టు పెట్టిన అల్లానికి మాట్లాడే అర్హత లేదు. అసలు ఆ హక్కే లేదు. పదేళ్లు జర్నలిస్టుల గురించి మాట్లాడని అల్లం జర్నలిస్టు అనడానికి అవకాశమేలేదు. అటు బిఆర్ఎస్‌కు న్యాయం చేయలేదు. ఇటు జర్నలిస్టులకు ఉపయోపగడలేదు. ఇంకా ఏ ముఖం పెట్టుకొని జర్నలిస్టుల ముందుకు వచ్చావో కనీసం నీ ఆత్మ సాక్షిని అడుగు...నిజం అదే చెబుతుంది. అవసరమైతే బుద్ధిచెబుతుంది.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999